

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

గ్రేటర్ హైదరాబాద్

శుక్రవారం 17 అక్టోబర్ 2025 పేజీలు 10


# మహిళల రక్షణే ధ్యేయం

● రాచకొండ పోలీస్ కమిషనర్ సుధీర్ బాబు ● 15 రోజుల్లో 162 మంది పోకిరీలను పట్టుకున్న షీ టీమ్స్



హయత్ నగర్, మేజర్ న్యూస్: మహిళల రక్షణే ధ్యేయమని, రాచకొండ షీ టీమ్స్ పోలీసులు వదిలిపెట్టే ప్రసక్తి లేదని, మహిళలు నిర్భయంగా ఫిర్యాదు చేయాలని రాచకొండ సీపీ సుధీర్ బాబు పిలుపునిచ్చారు. బస్టాండ్‌లు, రైల్వే స్టేషన్లు, మెట్రో స్టేషన్లు, స్కూళ్లు, కాలేజీలు, కూరగాయల మార్కెట్లు, బహిరంగ ప్రదేశాల్లో మఫ్టీలో తిరుగుతూ షీ టీమ్స్ డెకాయ్ ఆపరేషన్లు చేస్తున్నారని, మహిళలను వెంబడించి, వేధించే పోకిరీలను సాక్ష్యాధారాలతో సహా పట్టుకొని న్యాయస్థానంలో హాజరు పరుస్తూ వారిని, వారి తల్లిదండ్రుల సమక్షంలో కౌన్సిలింగ్ ఇస్తున్నట్లు చెప్పారు. రాచకొండ ఉమెన్ సేఫ్టీ వింగ్, షీ టీమ్స్ ఆధ్వర్యంలో ఈవ్ టీజర్లకు గురువారం ఎల్బీనగర్ లోని రాచకొండ క్యాంప్ కార్యాలయంలో కౌన్సిలింగ్ నిర్వహించారు. రాచకొండ కమిషనరేట్ పరిదిలో మహిళలను, యువతులను వేదింపులకు గురిచేస్తున్న 162 (మేజర్లు-92, మైనర్లు-70 ) మందిని షీ టీమ్స్ పట్టుకున్నారు. వారికి కుటుంబ సభ్యుల సమక్షంలో మిగతా 2లో

# ఫార్మసీ ఆఫీసర్స్ సమస్యల పరిష్కారానికి ముఖ్యమంత్రి హామీ

హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : ఫార్మసీ ఆఫీసర్స్ స్టేట్ ప్రెసిడెంట్ బత్తిని సుదర్శన్ గౌడ్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి ఫార్మసీ ఆఫీసర్స్ సమస్యలు పరిష్కరించాలని వినతి పత్రం అందజేశారు మెడికల్ అండ్ హెల్త్ సర్వీసెస్ రిక్రూట్మెంట్ బోర్డ్ ద్వారా పరీక్షలు వ్రాసిన ఫార్మసీ ఆఫీసర్స్ కు వెంటనే ప్రొవిజనల్ మెరిట్ లీస్ట్ రిలీజ్ చేసి అర్హత పొందిన వారికీ వెంటనే నియామక ఉత్తర్వులు ఇవ్వాలినీ, 104 సర్వీస్ లో పనిచేసిన ఫార్మసీ ఆఫీసర్స్ అందరికి ఏప్రిల్, 2025 నుండి కంటిన్యూ యేషన్ ఇచ్చి వెంటనే ఏడు నెలలు వేతనాలు ఇవ్వాలి.అలాగే నాన్ నోటిఫైడ్ పోస్ట్స్ లలో దగ్గరి ప్లేసెస్ లో కి మెర్జ్ చేయాలి. క్లియర్ వేకెన్సీ పోస్ట్ లలో అడ హాక్ ప్రమోషన్స్ ఇవ్వాలి.ఫార్మసీ ఆఫీసర్స్ కు విపరీతమైన పనిభారం ఉన్నందున అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో ముగ్గురు ఫార్మసిస్టులను నియమించాలి. డి హెచ్, డి ఎం ఇ, టి వి వి పి పరిధిలో పనిచేస్తున్న ఫార్మసీ ఆఫీసర్స్ సీనియర్ ఫార్మసీ ఆఫీసర్స్, జిల్లా ఫార్మసీ ఆఫీసర్స్, చీఫ్ ఫార్మసీ ఆఫీసర్లను అన్ని జిల్లాల్లో సెంటర్ మెడిసిన్ స్టోర్స్ లలో డిప్యూటేషన్ మీద తీసుకుని పని చేయించు కోవడం మిగతా 2లో



# వరద, డ్రైనేజీ సమస్యల శాశ్వత పరిష్కారానికి చర్యలు



● ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి
● వినాయక్ నగర్ డివిజన్‌లో రూ. 85 లక్షలతో స్ట్రామ్ వాటర్ డ్రైనేజీ పనులకు 'ఎమ్మెల్యే' భూమి పూజ

మల్కాజిగిరి, మేజర్ న్యూస్ : కాలనీలలో నెలకొన్న వరద నీటి ముంపు, డ్రైనేజీ సమ స్యల శాశ్వత పరిష్కారానికి తగిన చర్యలు తీసుకుంటు న్నానని మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశే ఖర్ రెడ్డి తెలిపారు. గురువారం వినాయక్ నగర్ డివిజన్‌లో రూ. 85 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించబోయే స్ట్రామ్ వాటర్ డ్రెన్ పైప్‌లైన్ నిర్మాణ పనులకు ఎమ్మెల్యే భూమి పూజ చేశారు. ఈ సంద ర్భంగా ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి మాట్లా డుతూ వినాయక్ నగర్ డివిజన్‌లో డ్రైనేజీ, వర్షపు నీరు కాలనీ ల నుండి బయటకు సాఫీగా పోవడానికి అవసరమైన అన్ని చర్యలు తీసు కుంటున్నానని చెప్పారు. ఈ క్రమంలో సంతో షిమాత దేవాలయం నుండి నాగదేవత ఆలయం వరకు, మిగతా 2లో

# ప్రజలు మనవైపే

కేంద్ర ప్రభుత్వ పథకాలు వివరించి బీజేపీ విజయానికి కృషి చేయాలి : కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి



ఎర్రగడ్డ.మేజర్‌న్యూస్..జూబ్లీహిల్స్ ప్రజలు మనవైపే ఉన్నారు. వారికి కేంద్ర ప్రభుత్వం అమలు పరుస్తున్న సంక్షేమ పథకాలను వివరించి బీజేపి పార్టీ ఎమ్మెల్యే అభ్యర్ధిగా బరిలోకి దిగుతున్న లంకాల దీపక్ రెడ్డి అత్యంత మెజార్టీతో విజయం సాధించే విధంగా కృషి చేయాలని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి పార్టీ నేతలకు సూచించారు. ఎర్రగడ్డ డివిజన్ సారథీనగర్‌లో గురువారం ఆయన పాదయాత్ర చేస్తు బీజేపి పార్టీ చేపడుతున్న, చేపట్టబోతున్న అభివృద్ధి కార్యక్రమాలు, ప్రజల సంక్షేమానికి తీసుకుంటున్న చర్యలను ప్రజలకు వివరించి కమలం గుర్తుపై ఓటు వేసి లంకాల దీపక్ రెడ్డిని ఆశీర్వదించాలని వారిని కోరారు. అనంతరం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన బూత్ స్థాయి సమావేశంలో కిషన్ రెడ్డి మాట్లాడుతూ ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ చేపడుతున్న చర్యల కారణంగా భారత దేశం నేడు రక్షణ కవచంలో ఉండడంతో పాటు రాష్ట్రాల పరిధిలో మిగతా 2లో

### షేక్‌పేట్ డివిజన్‌లోని ఎస్సార్ కన్వెన్షన్ హాల్లో

# కాంగ్రెస్ బూత్ స్థాయి సమావేశం



జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్: జూబ్లీహిల్స్ నియోజకవర్గం షేక్‌పేట్ డివిజన్‌లోని ఎస్సార్ కన్వెన్షన్ హాల్లో కాంగ్రెస్ బూత్ స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా ఏఐసీసీ సెక్రటరీ విశ్వనాథన్ సర్ , రాష్ట్ర మంత్రి వివేక్ వెంకటస్వామి, పొన్నం ప్రభాకర్, మాజీ ఎంపీ ఆజారుద్దీన్ సాహెబ్, జూబ్లీహిల్స్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్ధి నవీన్ యాదవ్, మైనారిటీ చైర్మన్ ఫహీం భాయ్, నియోజకవర్గ చైర్మన్ అజ్మతుల్లా, డివిజన్ అధ్యక్షుడు సత్యనారాయణ, యువ కాంగ్రెస్ అధ్యక్షుడు రఘునందన్ తదితరులు పాల్గొన్నారు. వక్తలు మాట్లాడుతూ ప్రతి బూత్ స్థాయిలో పార్టీ బలోపేతం కోసం ప్రతి కార్యకర్త కృషి చేయాలని, ఇంటింటికీ వెళ్లి కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలను ప్రజలకు చేరవేయాలని, రాబోయే ఉపఎన్నికల్లో పార్టీ అభ్యర్ధి విజయం సాధించేందుకు అందరూ ఏకతాటిపై పనిచేయాలని పిలుపునిచ్చారు. ప్రతి ఓటు కాంగ్రెస్ పార్టీ గెలుపు దిశగా ఒక అడుగు అవుతుంది. ప్రజల నమ్మకాన్ని నిలబెట్టడం మన బాధ్యత అని నాయకులు పేర్కొన్నారు..



# ఫార్మసీ ఆఫీసర్స్ సమస్యల పరిష్కారానికి ముఖ్యమంత్రి హామీ

**మొదటి పేజీ తరువాయి :** వల్ల మిగిలిన వారికీ విపరీతంగా పని భారం పడుతుంది. కాబట్టి సి యం యస్ లలో పని చేయడానికి డి హెచ్, డి యం ఇ, టీ వి వి కంట్రోల్ లో కొత్త పోస్ట్లు శాంక్షన్ చేయాలి. నూతనంగా ఏర్పాటు చేసిన 23 జిల్లాల్లో ని ఫార్మసీ స్టోర్స్ లలో, వాక్సిన్ స్టోర్స్, మలేరియా స్టోర్స్, లెప్రసీ స్టోర్స్,లలో జిల్లా ఫార్మసీ ఆఫీసర్ పోస్ట్లు శాంక్షన్ చేయాలి. పల్లె, భస్తీ దవాఖానాల్లో ఫార్మసీ ఆఫీసర్ పోస్టులు సాంక్షన్ చేయాలి జీ ఓ యం యస్. నెం. 1188తేది. 14.08.2024 ఫైనాన్స్ డిపార్ట్మెంట్, ఫార్మసీ ఆఫీసర్స్ కు 22,750 వేతనం ఇస్తున్నారు.

గతం లో ఇచ్చిన మాదిరి గా 27,599 వేతనం ఇవ్వాలి రాష్ట్ర స్థాయిలో డైరెక్టర్ ఆఫ్ ఫార్మసీ ఏర్పాటు సి డిప్యూటీ డైరెక్టర్, అసిస్టెంట్ డైరెక్టర్ పోస్ట్లు డి యం ఇ, డి హెచ్, టీ వి వి పి లలో శాంక్షన్ చేయాలి. అన్ని జిల్లాల్లో ని టీచింగ్ హాస్పిటల్స్ లలో క్లినికల్ ఫార్మసీ డిపార్ట్మెంట్స్ నెలకొల్పి అందులో అర్హత కలిగిన బి.ఫార్మసీ, యం. ఫార్మసీ, డాక్టర్ ఆఫ్ ఫార్మసీ చదివిన వారిని నియమించాలి.

ఇన్ సర్వీస్ ఫార్మసీ ఆఫీసర్స్ ను డైటీషియన్, డ్రగ్స్ ఇన్స్పెక్టర్, డ్రగ్స్ అనలిస్ట్ పోస్ట్స్ భర్తీ లో 30%రిజర్వేషన్ ఇవ్వాలి. టీ వి వి పి లలో పని చేస్తున్న ఉద్యోగుల కు 010 హెడ్ ఆఫ్ అకౌంట్ కిందకు తీసుకొచ్చి ప్రతీ నెల మొదటి తేదీన వేతనాలు ఇవ్వాలి. అలాగే ఫార్మసిస్ట్ లకు ఫార్మసీ ఆఫీసర్ జీ.ఓ యం యస్ నెం. 71 తేది 25.04. 2025 అమలు చేయాలని వివరించారు. ముఖ్య మంత్రి సానుకూలంగా స్పందిస్తూ తప్పకుండా అన్ని సమస్యలు పరిష్కారం చేస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు.

# ప్రజలు మనవైపే

**మొదటి పేజీ తరువాయి :** అమలు పరుస్తున్న కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు తెలంగాణ ప్రజలను కమలం పార్టీ వైపు తీసుకవస్తున్నాయి. తెలంగాణలో అధికారం చెలాయించిన బీఆర్ఎస్ ప్రస్తుతం అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీలు రాష్ట్ర నిధులను దోచుకోవడం తప్ప అభివృద్ధి, ప్రజల సంక్షేమానికి చేసింది ఏమీ లేదు. ప్రజలు మనవైపు చూస్తున్న ఈ సందర్భం మనకు కలిసి వచ్చే అంశం. జూబ్లీహిల్స్ నియోజకవర్గానికి రానున్న ఉప ఎన్నికల్లో బీజేపీ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా లంకాల దీపక్ రెడ్డికి అధిష్టానం అవకాశం ఇచ్చి మనకు అప్పజెప్పింది. ప్రజా సమస్యలపై పోరాటం చేస్తు ఎల్లప్పుడు ప్రజల్లో అంటున్న పార్టీ నేతలు, కార్యక ర్తలే నేడు మనకు బలం. బూత్ స్థాయి నేతలు, కమిటీ సభ్యులు ఇంటింటికి వెళ్లి సికింద్రాబాద్ ఎంపిగా అలాగే కేంద్ర మంత్రిగా ఇక్కడ చేసిన అభివృద్ధి కార్యాక్రమాలతో పాటు కేంద్ర ప్రభుత్వం అమలు పరుస్తున్న సంక్షేమ పథకాలు ముఖ్యంగా పేదమధ్య తరగతి కుటుంబాలు ఉపయోగిస్తున్న నిత్యావసరాల సరుకులపై జీఎస్టీ తగ్గించి వార జీవితాల్లో వెలుగులు నింపిన ఘనత ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వముకు దక్కుతుందని పేర్కొంటు మనకు సమయం తక్కువగా ఉంది, సంక్షేమ పథకాలు, తెలంగాణ అభివృద్ధికి అందించిన సహకారాలను ప్రజలకు వివరించి రానున్న ఎన్నికల్లో కమలం పార్టీ అభ్యర్థి లంకాల దీపక్ రెడ్డి విజయం సాధించే విధంగా కృషి చేయాలని బూత్ కమిటీ సభ్యులకు, పార్టీ నేతలకు సూచించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు మోహన్ రావు, గౌతం రావు, జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే అభ్యర్థి లంకాల తీపక్ రెడ్డి, పార్టీ నేతలు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కాంగ్రెస్ శక్తిని పునరుద్ధరించేందుకు సమన్వయంగా పనిచేయాలి





శేరిలింగంపల్లి,మేజర్ న్యూస్ : కాంగ్రెస్ పార్టీ శేరిలింగంపల్లి నియోజకవర్గం ఇంచార్జ్ వి జగదీశ్వర్ గౌడ్ ఆధ్వర్యంలో డిసిసి అధ్యక్షుడు, చైర్మన్ చల్లా నరసింహారెడ్డి అధ్యక్షతన హఫీజ్ పేట్ డివిజన్ పరిధిలోని హుడా కాలనీ ఎం ఎస్ పి కన్వెన్షన్ సెంటర్ లో నిర్వహించిన రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడి(డీసీసీ)ఎంపికపై అభిప్రాయ సేకరణ కార్యక్రమంలో ఏఐసిసి సభ్యుడు, తమిళనాడు రాష్ట్రం తిరునవేలి మెంబర్ ఆఫ్ పార్లమెంట్ రాబర్ట్ బ్రూస్, పీసీసీ ఉపాధ్యక్షుడు కోటంరెడ్డి వినయ్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు శివచరణ్ రెడ్డి, కార్పొరేటర్లు రాగం నాగేందర్ యాదవ్, ఉప్పలపాటి శ్రీకాంత్, నార్నె శ్రీనివాస్ రావు, దొడ్ల వెంకటేష్ గౌడ్, శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ కోర్డినేటర్ రఘునందన్ రెడ్డి, టీపీసీసీ లేబర్ సెల్ ఉపాధ్యక్షుడు నల్లా సంజీవ రెడ్డి, మాజీ కార్పొరేటర్ అశోక్ గౌడ్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా అతిథులు మాట్లాడుతూ సంఘటన్ సృజన్ అభియాన్ సమావేశంలో కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడి (డీసీసీ) ఎంపిక ప్రక్రియ వేగం పుంజుకుందని, ఏఐసీసీ ఆదేశాల మేరకు, పీసీసీ సూచనల ప్రకారం అభిప్రాయ సేకరణ సమావేశాలు నిర్వహించడం జరుగుతుందని, పార్టీ బలోపేతానికి కృషి చేస్తూ జిల్లాలో అందరికి ఆమోదయోగ్యమైన నాయకత్వాన్ని ఏర్పాటు చేయాలనే ఉద్దేశంతో ఈ సమావేశాలు చురుగ్గా సాగుతున్నాయని అన్నారు. ప్రతి కార్యకర్త అభిప్రాయాన్ని పరిగణనలోకి తీసుకొని పార్టీ బలోపేతానికి కృషి చేస్తూ వస్తున్న ఏకైక పార్టీ కాంగ్రెస్ అని ఎంపీ రాబర్ట్ బ్రూస్ అన్నారు. అభిప్రాయ సేకరణ డీసీసీ అధ్యక్షుడి ఎంపికలో అందరికి ఆమోదయోగ్యమైన, పార్టీ పట్ల నిబద్ధత కలిగిన, క్రమశిక్షణతో ఉన్న నాయకుడినే ఎంపిక చేస్తామని డీసీసీ అధ్యక్షుడు, చైర్మన్ చల్లా నర్సింహారెడ్డి తెలిపారు.జిల్లా స్థాయి నుంచి గ్రామ స్థాయి వరకు కాంగ్రెస్ శక్తిని పునరుద్ధరించేందుకు సమన్వయంగా పని చేయాలని టీపీసీసీ ఉపాధ్యక్షుడు కోటంరెడ్డి వినయ్ రెడ్డి అన్నారు. పార్టీ ఐక్యతను కాపాడుతూ, శేరిలింగంపల్లి ప్రజలతో మమేకమైన నాయకత్వంతో ప్రతి కార్యకర్త ముందుకు సాగాలని టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి జగదీశ్వర్ గౌడ్ పిలుపునిచ్చారు. యువతకు ప్రాధాన్యం ఇచ్చే ఏకైక పార్టీ కాంగ్రెస్ అని, డీసీసీ కమిటీలో కూడా యువతకు ప్రాధాన్యత ఇచ్చేందుకు కృషి చేస్తానని రాష్ట్ర యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు జక్కిడి శివచరణ్ రెడ్డి తెలిపారు.ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, నియోజకవర్గం కార్పొరేటర్లు, కంటెస్టెడ్ కార్పొరేటర్లు, డివిజన్ అధ్యక్షులు, బ్లాక్ అధ్యక్షులు, డివిజన్ ఇన్చార్జులు, మైనారిటీలు, మహిళా కాంగ్రెస్ అధ్యక్షులు, బ్లాక్ అధ్యక్షులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, ఎన్ ఎస్ యు ఐ నాయకులు, సేవాదళ్ నాయకులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## వరద, డ్రైనేజీ సమస్యల శాశ్వత పరిష్కారానికి చర్యలు

**మొదటి పేజీ తరువాయి :** అక్కడి నుంచి దీన్ దయాల్ నగర్ మెయిన్ రోడ్డు మీదుగా రూ. 85 లక్షల వ్యయంతో 1000 మిల్లీ మీటర్ల దయా మీట ర్ ఆర్ సీసీ పైప్‌లైన్ వేయిస్తున్నానని తెలిపా రు. ఈ పనులను నాణ్యత ప్రమాణాలకను గుణంగా, సాధ్యమైనత త్వరగా పూర్తి చేసి ప్రజల వినియోగంలోకి తీసుకుని రావాలని, లెవెలింగ్ సక్రమంగా ఉండేలా తగు చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే రాజశేఖర్ రెడ్డి, అధి కారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జీహెచ్ఎంసీ మల్కాజిగిరి సర్కిల్ ఈఈ లక్ష్మణ్, డీఈ లౌక్య,ఏఈ నవీన్, మౌలాలి కార్పొరేటర్ సునీత శేఖర్ యాదవ్, బీఆర్ఎ స్ పార్టీ నాయకులు బద్దం పరుశురాంరెడ్డి, తులసి సురేష్, హేమంత్ పటేల్, సంపత్ యాదవ్, ఫరీద్, పేపర్ శీను, బాలకృష్ణ, అరుణ్ కుమార్, భరత్, కాలనీవాసులు శ్రవణ్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళల రక్షణే ధ్యేయం

**మొదటి పేజీ తరువాయి :**కౌన్సిలర్లు కౌన్సెలింగ్ నిర్వహించారు. సెప్టెంబర్ 16 నుంచి 30 తేదీ వరకు 180 ఫిర్యాదులు రావడంతో, మొత్తం 162 మందిపై కేసు నమోదు చేశారు. ఫిర్యాదుల్లో ఫోన్ల ద్వారా వేధించినవి -36, సోషల్ మీడియాలో వేధించినవి-69, నేరుగా వేధించినవి%-% 75 ఉన్నాయి. వీటిలో క్రిమినల్ కేసులు-5, పెట్టి కేసులు- 68, 92 మందికి కౌన్సిలింగ్ ఇచ్చినట్లు ఉమెన్ సేఫ్టీ వింగ్ డీసీపీ టి.ఉషారాణి తెలిపారు. మెట్రో రైల్వే స్టేషన్లో డెకాయ్ఆపరేషన్ నిర్వహించి, మహిళా కంపార్ట్మెంట్ లోకి వెళ్లి ప్రయాణిస్తున్న 5 మంది వ్యక్తులను అరెస్టు చేసి, జరిమానా విధించారు. కార్యక్రమంలో ఏసీపీ పల్లె వెంకటేశ్వర్లు, ఇన్ స్పెక్టర్లు ఎం.ముని, జి.అంజయ్య, అడ్మిన్ ఎస్సై రాజు, షీ టీమ్స్ సిబ్బంది, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

# దాసరి సరళా దేవికి ఘన నివాళి




మాదాపూర్,మేజర్ న్యూస్ : మియాపూర్ డివిజన్ స్టాలిన్ నగర్ యం సి పి ఐ (యు ) మియాపూర్ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో సరళా దేవి 14వ వర్ధంతిని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎ ఐ ఎఫ్ డి డబ్ల్యు రాష్ట్ర కోశాధికారి తాండ్ర కళావతి పాల్గొని సరళాదేవి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ సరళా దేవి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మహిళా సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గా, ఎం సిపిఐ (యు) కేంద్ర కమిటీ సభ్యురాలిగా పని చేశారని అన్నారు. మియాపూర్ ప్రాంతంలో జరిగిన ఇండ్ల స్థలాల సాధన పోరాటంలో ఎన్నో దాడులు నిర్బంధాలు, జైలు జీవితాన్ని గడిపి అణగారిన వర్గాల రాజ్యాధికారం కోసం పార్టీ ఇచ్చిన పిలుపును ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో విస్తృతంగా అమలు చేశారని, పార్టీ అభివృద్ధికి ఎన్ని ఆటంకాలు ఎదురైనా తట్టుకొని దృఢంగా నిలబడి నిజాయితీగా పని చేస్తూ చిన్న వయస్సులోనే అమరత్వం పొందారని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు మంగం సుధాకర్, గ్రేటర్ హైదరాబాద్ కార్యదర్శి మైదం శెట్టి రమేష్, సహాయ కార్యదర్శి అనిల్ కుమార్, సభ్యురాలు పి భాగ్యమ్మ, మియాపూర్ డివిజన్ కార్యదర్శి ఇస్లావత్ దశరథ్ నాయక్, సహాయ కార్యదర్శి పల్లె మురళి, కార్యవర్గ సభ్యులు జి శివాని, డి లక్ష్మి, ఎం.రాణి కీర్తి, రాములు, రమ తదితరులు పాల్గొన్నారు.

## సెల్‌ఫోన్ డ్రైవింగ్‌కు పాల్పడే వాహనదారులమీద ప్రత్యేక డ్రైవ్-గాంధీనగర్ ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ పి. వెంకటలక్ష్మి



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్‌: నగర ట్రాఫిక్ జాయింట్ కమీషనర్ డి.జోయల్ డేవిస్ ఆదేశాలమేరకు గాంధీనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో కవాడిగూడలోని సి.జి.ఓ. కాంప్లెక్స్‌వద్ద ట్రాఫిక్ పోలీసు సిబ్బందిచేత ప్రత్యేకంగా సెల్‌ఫోన్ డ్రైవింగ్‌పై ప్రత్యేక డ్రైవ్‌ను నిర్వహించినట్లు ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ పి. వెంకటలక్ష్మి తెలిపారు. మొబైల్ సెల్ ఫోన్ డ్రైవింగ్‌పై ప్రత్యేకంగా స్పెషల్ డ్రైవ్‌ను నిర్వహించి,పలువురు వాహనదారులమీద కేసులు నమోదు చేసినట్లు ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ పి. వెంకటలక్ష్మి పేర్కొన్నారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ వాహనదారులందరు డ్రైవింగ్ చేసేటప్పుడు, సెల్‌ఫోన్‌ను చెవివద్ద పెట్టుకుని మాట్లాడవద్దని, వాహనాల రోడ్డు ప్రమాదాల్లో అధికంగా సెల్‌ఫోన్లలో మాట్లాడుతూ, రోడ్డు ప్రమాదాలకు గురిఅవుతున్నట్లు తమ దృష్టికి వచ్చిందని, వాహనదారులు సురక్షితంగా వాహనాలను నడిపి,సురక్షితంగా ఇంటికి చేరుకోవాలని, నిర్లక్ష్యంగా డ్రైవింగ్ చేయడంవల్ల, మిమ్మల్ని నమ్ముకుని ఉన్న కుటుంబీకులను రోడ్డుపాలు చేయవద్దని ఆమె కోరారు. ఈ స్పెషల్ డ్రైవ్‌లో ట్రాఫిక్ ఎస్.ఐ.లు, కానిస్టేబుళ్లు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే గాంధీకి జన్మదిన శుభాకాంక్షలు



గచ్చిబౌలి,మేజర్ న్యూస్ : ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ జన్మదినం సందర్భంగా వివేకానంద నగర్ లోని ఎమ్మెల్యే కార్యాలయంలో గురువారం మాజీ కౌన్సిల ర్లు రవీందర్ రావు , మోహన్ గౌడ్, సీనియర్ నాయకులు మిరియాల రాఘవ రావు, శ్రీనివాసరాజు మర్యాదపూర్వకంగా కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

# నర్సింహ్మారావునగర్ - సామనగర్ రహదారిలో పొంగి పొర్లుతున్న మురుగు నీరు

▶▶ తీవ్ర ఇబ్బందుల్లో వాహనదారులు - చోద్యం చూస్తున్న అధికారులు

▶▶ సమస్యను పరిష్కరించాలంటున్న సిపిఎం నాయకులు, కాలనీ వాసులు




వనస్థలిపురం,మేజర్‌న్యూస్‌ఃహయత్‌నగర్ డివిజన్ పరిధిలోని శారదానగర్ నర్సింహ్మారావునగర్ కాలనీ నుండి సామ నగర్ చౌరస్తా కు వెళ్లే రహదారి పూర్తి మురుగునీటి మయంగా తయారయింది. గత నెల రోజులుగా డ్రైనేజీ పొంగి పొర్లి ప్రధాన రహదారిపై మురుగు నీరు పారతున్నా కూడా సంబందిత అదికారులు పట్టించుకోవడం లేదని, మురుగునీటి సమస్య మూలంగా వాహనదారులు, పాదాచారులు, ముఖ్యంగా విధ్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని కాలనీ వాసులు, సిపిఎం నాయకులు వెల్లడించారు. ప్రజా సమస్యల పరిశీలనలో భాగంగా శారదానగర్‌లో పర్యటించిన సిపిఎం నాయకులు సమస్యను జిహెచ్ఎమ్‌సి అధికారుల దృష్టికి తీసుకువెళ్లారు. ఈ రహదారిలో నిత్యం వందలాది వాహనదారులు రాకపోకలు సాగిస్తారని ముఖ్యంగా ఈ ప్రాంతంలో పలు కార్పోరేట్ పాఠశాలలు, కళాశాలలు ఉన్నాయని మురుగునీటి ప్రవాహంలోనే విద్యార్థులు రాకపోకవలు సాగించాల్సిన అవసరం ఏర్పడిందన్నారు. ఈ విషయంపై సంబంధిత జిహెచ్ఎమ్‌సి అధికారులు దృష్టి సారించి సమస్యను పరిష్కరించాలని సిపిఎం నాయకులు కీసరి నర్సిరెడ్డి డిమాండ్ చేశారు. ప్రజల నుంచి ముక్కు పిండి పన్నులు వసూలు చేస్తున్న అధికారులు సమస్యలను పరిష్కరించడంలో పూర్తిగా విఫలమవుతున్నారని ఆయన ఆరోపించారు. ఈ సర్వే కార్యక్రమంలో సిపిఎం నాయకులు కృష్ణయ్య, శాఖ కార్యదర్శులు కొత్త గణేష్ గౌడ్, ముషం నరహరి, సామానగర్ కార్యదర్శి బిట్ల మూర్తి, పబ్బు సత్యనారాయణ, ఏ యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# భారత్ గౌరవ్ ప్రత్యేక పర్యాటక రైలు భవ్య గుజరాత్

హైదరాబాద్, మేజర్‌న్యూస్: అక్టోబర్ 26 న మధ్యాహ్నం 03:00 గంటలకు రేణిగుంట రైల్వే స్టేషన్ నుండి "భారత్ గౌరవ్" ప్రత్యేక పర్యాటక రైలు భవ్య గుజరాత్ ప్యాకేజ్ (9 రాత్రులు / 10 రోజులు) కోసం బయలుదేరుతుంది. ఈ రైలు 27న, సికింద్రాబాద్ ఉదయం 08:00 గంటలకు, నిజామాబాద్ ఉదయం 11:30 గంటలకు, నాందేడ్ మధ్యాహ్నం 02:00 గంటలకు, పూర్ణా జంక్షన్ మధ్యాహ్నం 02:50 గంటలకు చేరుకుంటుంది. గమ్యస్థానాలు సందర్శనీయ ప్రదేశాలు : ద్వారకా: ద్వారకాధీశ్ ఆలయం, నాగేశ్వర ఆలయం, బేట్ ద్వారకా, సోమనాథ్ : సోమనాథ్ ఆలయం, అహ్మదాబాద్: సబర్మతి ఆశ్రమం, మోడేరా సూర్యదేవాలయం (మోడేరా), రాణి కి వావ్ (పటాన్), ఎకతా నగర్ : స్టాచ్యూ ఆఫ్ యూనిటీ ప్రయాణ మార్గం: రేణిగుంట నుండి బయలుదేరి గూడూరు, నెల్లూరు, ఒంగోలు, చీరాల, తెనాలి జంక్షన్, విజయవాడ, ఖమ్మం, కాజీపేట్, సికింద్రాబాద్ జంక్షన్, నిజామాబాద్ జంక్షన్, హజూర్ సాహెబ్ నాందేడ్ పూర్ణా జంక్షన్ మీదుగా ప్రయాణిస్తుంది. ప్యాకేజ్ ధరలు: : ఎకనమీ (ఎస్ఎల్) 18,400/- స్టాండర్డ్ (3ఎసి) 30,200/- కంఫర్ట్ (2ఎసి): 39,900/- సౌకర్యాలు: రోజుకు మూడు భోజనాలు, వసతి, రవాణా సదుపాయం, ప్రతి బోగీలో IRCTC సిబ్బంది అందుబాటులో ఉంటారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని ఐఆర్‌సిటిసి కోరుకుంటుంది.

# యజమానిని మోసం చేసి వాహనాలు అమ్మిన డ్రైవర్లను అరెస్ట్ చేసిన చిలకలగూడా పోలీసులు




సీతాఫలమండి, మేజర్ న్యూస్: చిలకలగూడా పోలీసులు విశ్వసనీయ సమాచారంతో యజమానిని మోసం చేసి వాహనాలను అక్రమంగా విక్రయించిన ముగ్గురు వ్యక్తులను అరెస్ట్ చేశారు. వీరిలో ఒకరు ప్రధాన నిందితుడు కాగా, ఇద్దరు రిసీవర్లు ఉన్నారు. నిందితుడు అమ్మిన ఏడు వాహనాలను చిలకలగూడా పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, సంగిశెట్టి ప్రవీణ్ కుమార్ అనే వ్యక్తి శ్రీ లక్ష్మి లాజిస్టిక్స్ కంపెనీలో డ్రైవర్‌గా పనిచేస్తూ, కంపెనీ యజమాని గణేశ్వర్ వద్ద నుండి వాహనాలను తీసుకొని తిరిగి ఇవ్వకుండా దుర్వినియోగం చేశారు. ఆ వాహనాలను తన స్నేహితులు మహ్మద్ రిజ్వాన్, జి. అమరేందర్‌లకు విక్రయించి మొత్తం రూ. 9.10 లక్షలు డబ్బులను తీసుకున్నట్లు విచారణలో నిందితులు ఒప్పుకున్నారు. బాధితుడి ఫిర్యాదు మేరకు చిలకలగూడా పోలీసులు వెంటనే దర్యాప్తు ప్రారంభించి, ఆధారాలను సేకరించారు. విశ్వసనీయ సమాచారం ఆధారంగా ఉప్పల్ పరిసర ప్రాంతంలో నిందితుడు ప్రవీణ్ కుమార్‌ను అదుపులోనికి తీసుకుని విచారించగా, నేరాన్ని అంగీకరించాడు. అనంతరం అతని సహచరులు రిజ్వాన్, అమరేందర్‌లను కూడా పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ కేసు దర్యాప్తు వేగవంతంగా ఈస్ట్ జోన్ డిప్యూటీ కమీషనర్ ఆఫ్ పోలీస్ బి. బాలస్వామి, అసిస్టెంట్ కమీషనర్ ఆఫ్ పోలీస్ నర్సయ్య, చిలకలగూడా సీఐ అనుదీప్, ఎస్సై ఆంజనేయులు పర్యవేక్షణలో విజయవంతంగా పూర్తయింది. ఈ వాహనాల కేసు దర్యాప్తులో చురుకైన పాత్ర పోషించిన చిలకలగూడా పోలీస్ బృందాన్ని అభినందించి, ప్రత్యేక బహుమతులు ప్రకటించినట్లు ఈస్ట్ జోన్ డీసీపీ బాలస్వామి తెలిపారు.



# సరికొత్త కారును విడుదల చేసిన వరుణ్ మోటార్స్

ఆధునిక ఫీచర్లతో విక్టోరిస్ కారు విడుదల



వనస్థలిపురం,మేజర్‌న్యూస్‌ఃవినియోగదారుల అభిరుచులకు అనుగుణంగా, మారుతున్న ట్రెండ్‌ను దృష్టిలో పెట్టుకొని అధునాతన కార్లను అందిస్తున్న మారుతీ సుజుకి సరికొత్త కారును మార్కెట్‌లోకి విడుదల చేసింది. ప్రముఖ వాహనదారు కంపెనీ సంస్థ మారుతీ సుజుకి నూతనంగా రూపొందించిన విక్టోరిస్ కారును వనస్థలిపురం ఆటోనగర్ లోని వరుణ్‌మోటార్స్ షో రూమ్‌లో జరిగిన కార్యక్రమంలో హయత్‌నగర్ కార్పోరేటర్ కళ్లెం నవజీవన్‌రెడ్డి, షో రూమ్ మేనేజర్ అశోక్‌లు నూతన కారును మార్కెట్‌లోకి విడుదల చేశారు. భారతీయ ఎస్‌యువి సెగ్మెంట్‌లో మరిన్ని ఆధునిక ఫీచర్లతో మారుతీ సుజుకి ఇండియా లిమిటెడ్ తాజాగా విడుదల చేసిన విక్టోరిస్ హైపర్ కనెక్టెడ్ టెక్నాలజీ ఆల్ రౌండ్ సేఫ్టీ, చక్కని డిజైనరతో కూడిన భారత దేశ ఎస్‌యువీ సెగ్మెంట్‌లో సరికొత్త అధ్యాయమని ఎస్‌యువీ వాహనాల పట్ల ఆసక్తి ఉండే వినియోగదారుల అంచనాలకు సరితూగేలా ఈ నూతన వాహనాన్నితీసుకురావడం జరిగిందని తెలిపారు. నూతన మోడల్ ఆకట్టుకుంటుందని మేనేజర్ అశోక్ తెలిపారు.

# అమరరాజా బెట్టర్ వే అవార్డ్స్' మూడవ ఎడిషన్ ప్రారంభం

**గ్రామీణ సమాజ అభివృద్ధికి దోహదపడే వినూత్న వ్యాపారవేత్తలను గుర్తించి ప్రోత్సహించడమే లక్ష్యం**

జూబ్లీహిల్స్ మేజర్ న్యూస్: 2 బిలియన్ డాలర్ల గ్లోబల్ సమూహంగా ఎదిగిన అమరరాజా గ్రూప్, 'ది అమరరాజా బెట్టర్ వే అవార్డ్స్' మూడవ ఎడిషన్‌ను ప్రారంభించింది. గ్రామీణ సమాజాల అభివృద్ధికి వినూత్న ఆవిష్కరణల ద్వారా విశేష కృషి చేసిన వ్యక్తులు మరియు సంస్థలను గుర్తించి, ప్రోత్సహించడమే ఈ అవార్డుల ఉద్దేశ్యం. దేశవ్యాప్తంగా గ్రామీణ ప్రాంతాల వ్యక్తులు మరియు సంస్థలకు మద్దతుగా రూపొందించిన ఈ అవార్డులు, "మరింత మందికి మెరుగైన అవకాశాలు అందించడం" అనే గ్రూప్ స్థిరమైన లక్ష్యాన్ని ప్రతిబింబిస్తున్నాయి. ఈ అవార్డులు మూడు విభాగాల్లో ఇవ్వబడతాయి ం ప్రతి విభాగానికి రూ. 3 లక్షల నగదు బహుమతితో అమరరాజా బెట్టర్ వే అవార్డు ఫర్ ఉమెన్ ఎంప్లాయ్మెంట్,అమరరాజా బెట్టర్ వే అవార్డు ఫర్ రూరల్ ఇన్‌కమ్ జనరేషన్, అమరరాజా బెట్టర్ వే అవార్డు ఫర్ బెస్ట్ అగ్రి-బేస్డ్ బిజినెస్, పట్టణ వ్యాపారవేత్తలతో పోలిస్తే, గ్రామీణ వ్యాపారవేత్తలు అనేక సవాళ్లు ఎదుర్కొంటారు. వారిలో 85% మంది ఫస్ట్-జనరేషన్ ఎంటర్‌ప్రెన్యూర్స్ కాగా, వనరుల కొరత, మార్గదర్శకత లోపం వంటివి ప్రధాన అడ్డంకులుగా ఉన్నాయి. అయినప్పటికీ, వారు సృజనాత్మకతను ప్రదర్శించి, గ్రామీణ ఆర్థిక వృద్ధి, ఉపాధి సృష్టి, సమాజ అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్నారు. అవార్డు దరఖాస్తు ఫారం గ్రూప్ అధికారిక వెబ్‌సైట్‌లో లభిస్తుంది. దరఖాస్తుల సమర్పణకు చివరి తేదీ 2025 నవంబర్ 20గా నిర్ణయించారు. సమాజానికి, స్థానిక ఉపాధికి చేసిన కృషి, ప్రభావం ఆధారంగా నిపుణుల కమిటీ విజేతలను ఎంపిక చేస్తుంది. ఇంతకుముందు ఈ అవార్డులను అందుకున్న సంస్థల్లో ం కేరళకు చెందిన ధనిమా ప్రోడక్ట్స్ అండ్ మార్కెటింగ్, హిమాచల్ ప్రదేశ్‌కు చెందిన సియాంజలి రీటైల్స్, మహారాష్ట్రలోని ఫామ్2ఫామ్, రాంచీకి చెందిన రేషమ్ సూత్ర, తెలంగాణ నుంచి భౌమ్య ఇన్నోవేషన్స్, తిరుపతి నుంచి శ్రీజా మహిళా మిల్క్ ప్రొడ్యూసర్ కంపెనీ ఉన్నాయి.

# చికిత్స పొందుతూ రోడ్డు ప్రమాద క్షతగాత్రుడి మృతి

కొత్తూర్, మేజర్‌న్యూస్ (అక్టోబర్ 16): కొత్తూర్ మండలం చేగూర్‌రోడ్, తిమ్మాపూర్ గ్రామానికి చెంది స్థానిక ద్యూరాలైన్ కంపెనీలో కూలిగా పనిచేసే మొండి నాగయ్య (39) అనే వ్యక్తి ఈనెల 15న సాయంత్రం తిమ్మాపూర్ ఎక్స్ రోడ్ నుండి చెగూర్ రోడ్ వైపు నడుచుకుంటూ వస్తుండగా గుర్తుతెలియని వాహనం ఢీకొని రెండు కాళ్ళకు, శరీర భాగాలకు తీవ్ర గాయాలు అయినట్లు కొత్తూర్ సి.ఐ. నరసయ్య తెలిపారు. ఈ ప్రమాదంలో గాయపడ్డ నాగయ్యను 108 అంబులెన్స్ ద్వారాహైద్రాబాద్ ఉస్మానియా ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ అదేరోజు రాత్రి 9-30గంటల సమయంలో నాగయ్య మృతిచెందినట్లు సి.ఐ వివరించారు.

**IN THE COURT OF THE HONBLE XIX JUNIOR CIVIL JUDGE CITY CIVIL COURTS AT: HYDERABAD**

O.S.NO: 4242 OF 2025

Between:

1. Aleemuddin Fareeda, W/o Late Mohammed Khaja Aleemuddin, Age: 53 yrs Occ: Private Employ, R/o 16-9-438, CD Water Tank Road, Old Malakpet, Hyderabad-04Permanent R/o # 136, Logan Ave, Jersey City NJ. 2. Aleemuddin Wajiha Hannah, D/o Late Mohammed Khaja Aleemuddin, Age 24 yrs Occ Student, R/o 16-9-438, CD Water Tank Road, Old Malakpet, Hyderabad-04 Permanent R/o # 136, Logan Ave, Jersey City NJ. 3. Aleemuddin Sophia Meeraj D/o Late Mohammed Khaja Aleemuddin, Age 22 yrs Occ Student, R/o 16-9-438, CD Water Tank Road, Old Malakpet, Hyderabad - 04Permanent R/o # 136, Logan Ave, Jersey City NJ.4. Aleemuddin Rayaan Sarwar S/o Late Mohammed Khaja Aleemuddin, Age 14 yrs Occ Student, Minor being rep by Mother R/o 16-9-438, CD Water Tank Road, Old Malakpet, Hyderabad-04 Permanent R/o # 136, Logan Ave, Jersey City NJ. ..Plaintiffs

AND

1. The Tahsildhar Saidabad Mandal, Hyderabad.
2. All others Concerned ...Defendants

To:-

All others Concerned

This is to bring to your notice that the above-named Plaintiffs have filed SUIT FOR DECLARATION TO DECLARE THE PLAINTIFFS AS THE LEGALHEIRS OF THE DECEASEDLATE MOHAMMED KHAJA ALEEMUDDIN,vide O.S. No. 4242 of 2025, on the file of The XIX Junior Civil Judge, City Civil Courts At: Hyderabad, and the matter is posted on 13-11-2025 at 10:30 AM. It is hereby informed those having any claims/ objection, may bring them before the court on above mentioned date failing which the matter will be heard exparte.

Sd/-**THOMAS LLOYD, GAURAV KWATRA SHAIK ATHAR PARVEZ, T. SESHAGIRI &SYED MUDASSAR NAZAR**
**T. SESHAGIRI &SYED MUDASSAR NAZAR**
ADVOCATES
# 5-9-314/1, First Floor, St. Joseph, Cathedral, Gunfoundry, Hyderabad-1,
Cell: 9849179263

**IN THE COURT OF THE HONBLE XIX JUNIOR CIVIL JUDGE CITY CIVIL COURTS AT: HYDERABAD**

O.S.NO: 4187 OF 2025

Between:

1. Kanayalal Ailani, S/o Late Ramchander Ailani, Age:53 yrs Occ: Business, R/o 16-2-705/1/10/1, Laxmi Pooja Pride, Professors Colony,Malakpet ,Hyderabad-36. 2. Dinesh Kumar Ailani, S/o Late Ramchander Ailani, Age:51 yrs Occ: Business, R/o 16-2-705/1/10/1, Laxmi Pooja Pride, Professors Colony,Malakpet ,Hyderabad-36. 3. Naveen Kumar Ailani,S/o Late Ramchander Ailani, Age:49 yrs Occ: Business, R/o 16-2-705/1/10/1, Laxmi Pooja Pride,Professors Colony,Malakpet, Hyderabad-36. 4.Hemaben Chandrakant Chelaramani, D/o Late Ramchander Ailani, Age 54 yrs, Occ: Household, R/o Shital Bungiow, Near Prem Vihar Appartment, Umar,Surat, Gujarat-395007. ...Plaintiffs

AND

1. The Tahsildhar [MRO] Saidabad Mandal, Hyderabad.
2. All others Concerned ...Defendants

To:-

All others Concerned

This is to bring to your notice that the above-named Plaintiffs have filed SUIT FOR DECLARATION TO DECLARE THE PLAINTIFFS AS THE LEGALHEIRS OF THE DECEASED LATE RAMCHANDER AILANI,SMT LATE SAVITHA AILANI,vide O.S. No. 4187 of 2025, on the file of The XIX Junior Civil Judge, City Civil Courts At: Hyderabad, and the matter is posted on 03-11-2025 at 10:30 AM. It is hereby informed those having any claims/ objection, may bring them before the court on above mentioned date failing which the matter will be heard exparte.

Sd/-**THOMAS LLOYD, GAURAV KWATRA SHAIK ATHAR PARVEZ, T. SESHAGIRI &SYED MUDASSAR NAZAR**
**T. SESHAGIRI &SYED MUDASSAR NAZAR**
ADVOCATES
# 5-9-314/1, First Floor, St. Joseph, Cathedral, Gunfoundry, Hyderabad-1,
Cell: 9849179263

**IN THE COURT OF THE HONBLE VSENIOR CIVIL JUDGE CITY CIVIL COURTS AT: HYDERABAD**

O.S.NO: 463 OF 2025

Between:

Mr. E.S. Nischal Kumar S/o A. Suresh, Age yrs Occ Business R/o H. No. 1-3-1026/14, SBI Colony Road, Kavadiguda, Hyderabad. ..Plaintiff

AND

Mr. Manikanth Banala, S/o Banala Raj Gopal, R/o . # 1-8-533, Prasanna Nilayam Chikkadpally, Hyderabad-20 H. No. 3-5-1090/A/4/1, 2nd Floor, Street No. 3, Laxmi Colony, Narayanguda,Himayathnagar, Hyderabad-29 ..Defendants

To:-

Mr. Manikanth Banala, S/o Banala Raj Gopal, R/o . # 1-8-533, Prasanna Nilayam Chikkadpally, Hyderabad-20 H. No. 3-5-1090/A/4/1, 2nd Floor, Street No. 3, Laxmi Colony, Narayanguda, Himayathnagar, Hyderabad-29

This is to bring to your notice that the above-named Plaintiff has filed SUIT FOR RECOVERY OF MONEY,vide O.S. No. 463 of 2025, on the file of The Vsenior Civil Judge, City Civil Courts At: Hyderabad, and the matter is posted on 12-11-2025 at 10:30 AM. It is hereby informed those having any claims/ objection, may bring them before the court on above mentioned date failing which the matter will be heard exparte.

Sd/-**THOMAS LLOYD, GAURAV KWATRA SHAIK ATHAR PARVEZ, T. SESHAGIRI &SYED MUDASSAR NAZAR**
**T. SESHAGIRI &SYED MUDASSAR NAZAR**
ADVOCATES
# 5-9-314/1, First Floor, St. Joseph, Cathedral, Gunfoundry, Hyderabad-1,
Cell: 9849179263

సూర్య
www.suryaa.com

శుక్రవారం
17 అక్టోబర్ 2025

# సామాన్యుడికి వైద్యం అందుబాటులోకి రావాలి"

● హైబిజ్ టీవీ హెల్త్ కేర్ మేనేజ్‌మెంట్ అవార్డ్స్ కార్యక్రమంలో సీవీ ఆనంద్ పిలుపు ● అట్టహాసంగా హైబిజ్ టీవీ హెల్త్ కేర్ మేనేజ్మెంట్ అవార్డ్స్ 2025 ● ముఖ్య అతిథిగా హాజరైన తెలంగాణ హెూమ్ స్పెషల్ చీఫ్ సెక్రటరీ సీ.వి. ఆనంద్ ● ఉత్తమ సేవలు అందించిన వారికి పలు కేటగిరీల్లో అవార్డులు ప్రదానం



హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి: సామాన్యులకు అందుబాటు ధరలో వైద్యం ఉన్నప్పుడే వైద్య సేవకు పరిపూర్ణ అర్థం" అని తెలంగాణ హెూమ్ స్పెషల్ చీఫ్ సెక్రటరీ సీ.వి. ఆనంద్ అన్నారు. గురువారం హైబిజ్ టీవీ ఆధ్వర్యంలో హెల్త్ కేర్ మేనేజ్మెంట్ అవార్డ్స్ 2025 మొదటి ఎడిషన్ హైదరాబాద్ హెచ్ఐసీసీ నోవోటెల్‌లో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమం హెల్త్ కేర్ రంగంలో అసాధారణమైన సేవలు అందించిన నిర్వాహకులు, సంస్థలు, వ్యక్తులను సత్కరించడంలో ఒక మైలురాయిగా నిలిచింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ హెూమ్ విభాగం స్పెషల్ సెక్రటరీ సీ.వి. ఆనంద్ ఐపిఎస్ హాజరయ్యారు. ఆయన ప్రసంగంలో, హెల్త్ కేర్ మేనేజ్మెంట్‌లో ఆవిష్కరణలు, సమర్థవంతమైన నిర్వహణ ద్వారా ప్రజల ఆరోగ్యానికి తోడ్పాటు అందించడంలో ఉన్న ప్రాముఖ్యతను ప్రత్యేకంగా హైలైట్ చేశారు. "హెల్త్ కేర్ రంగం విజయం కేవలం వైద్యులపై మాత్రమే కాకుండా, అందరూ కలిసి పనిచేసే నిర్వాహక బృందాలపై ఆధారపడి ఉంటుందని, ఇక, ఈ అవార్డ్స్ కార్యక్రమంలో హెల్త్ కేర్ మేనేజ్మెంట్ రంగంలో ఉత్తమ సేవలు అందించిన వారికి వివిధ కేటగిరీల్లో 50కి పైగా అవార్డులు ప్రదానం చేశారు. ముఖంగా, ఈ రంగంలో దీర్ఘకాలికమైన సేవలు అందించిన డాక్టర్ హరి ప్రసాద్, డాక్టర్ కెవెన్ సుధా రమణలకు లెజెండరీ పురస్కారాలు అందాయి. అలాగే, ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్‌లు అయిన డాక్టర్ ఎన్ వాణి, డాక్టర్ బీరప్ప నగరి, డాక్టర్ రాకేష్ సహాయ్, డాక్టర్ విజయ్ కుమార్‌లకు స్పెషల్ జ్యూరీ అవార్డులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో హైబిజ్.టివి సంస్థ ఫౌండర్, ఎమ్‌డి అయిన మాడిశెట్టి రాజగోపాల్ మాట్లాడుతూ, "ఈ అవార్డులు భవిష్యత్తులో మరిన్ని ఆవిష్కరణలకు ప్రేరణగా నిలుస్తాయి" అని ఆశాభావం వ్యక్తం చేశారు. కాగా, ఈ కార్యక్రమం హెల్త్ కేర్ రంగంలోని ప్రముఖులు, నిర్వాహకులు, పాలసీ మేకర్లను ఏకం చేసి, భవిష్యత్ సవాళ్లపై చర్చలకు దోహదపడిందని అన్నారు. ఈ కార్యక్రమంలో సైబర్ సిటీ బిల్డర్స్ అండ్ డెవలపర్స్ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ వేణు వినోద్, ఏఐజి హాస్పిటల్స్ డైరెక్టర్ డా.జివి రావు, ఆర్ఈ సస్టైనబిలిటిటీ ఎగ్జిక్యూటీవ్ వైస్ చైర్మన్ గౌతమ్ రెడ్డి మెరెడ్డి, కిమ్స్ సన్‌షైన్ హాస్పిటల్స్ ఎగ్జిక్యూటీవ్ డైరెక్టర్ డా.ఆదర్శ్ అన్నపరెడ్డి, పల్స్ ఫార్మసుటికల్స్ డైరెక్టర్ దివ్య మైనేని, కన్వర్జ్ బయోటెక్ ఫౌండర్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ అరుణ్ కుమార్ బిజ్జెల్ల, క్రెడాయ్ మాజీ ప్రెసిడెంట్ వి. రాజశేఖర్ రెడ్డితో పాటు పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.

# సికింద్రాబాద్ డీసీసీ అధ్యక్ష పదవికి డాక్టర్ కోట నీలిమ నామినేషన్ దాఖలు

అమీర్ పేట,మేజర్ న్యూస్:సికింద్రాబాద్ జిల్లా కాంగ్రెస్ కమిటీ (డీసీసీ) అధ్యక్ష పదవి కోసం సనత్ నగర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి డాక్టర్ కోట నీలిమ గురువారం నామినేషన్ దాఖలు చేశారు.'సంఘటన్ సృజన్ అభియాన్'లో భాగంగా నిర్వహించిన సమావేశంలో ఆమె తన నామినేషన్ పత్రాలను ఏఐసీసీ పరిశీలకులు (అబ్జర్వర్) సీపీ జోషికి సమర్పించారు.ఈ సందర్భంగా డాక్టర్ కోట నీలిమ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేసే దిశగా ఈ కార్యక్రమం కొనసాగుతుందని తెలిపారు.ప్రజల నుంచి వచ్చిన నాయకత్వాన్ని ప్రజల ద్వారానే ఎంపిక చేయడమే దీని ముఖ్య ఉద్దేశమని ఆమె పేర్కొన్నారు.ఈ స్ఫూర్తితోనే ఏఐసీసీ పరిశీలకులు తెలంగాణలోని ప్రతి జిల్లాలో నేరుగా నాయకులతో మాట్లాడి వారి అభిప్రాయాలు సేకరిస్తున్నారని చెప్పారు.మరోవైపు పార్టీ సంఘటన్ సృజన్ అభియాన్ లో భాగంగా సికింద్రాబాద్ డీసీసీ అధ్యక్ష ఎన్నిక కోసం ఏఐసీసీ అబ్జర్వర్‌గా సీపీ జోషిని, పీసీసీ అబ్జర్వర్లుగా నారాయణపేట్ ఎమ్మెల్యే పర్ణికా రెడ్డి,శ్రీను బాబు,పవన్ మల్లాదిని పార్టీ అధిష్ఠానం నియమించింది. సనత్ నగర్ నియోజకవర్గంలోని బి-బ్లాక్ పరిధిలోని అమీర్‌పేట్, సనత్ నగర్ డివిజన్లలో



కార్యకర్తల అభిప్రాయాలను అబ్జర్వర్లు సేకరించారు.అనంతరం జరిగిన సమావేశంలో ఏఐసీసీ అబ్జర్వర్ సీపీ జోషి మాట్లాడుతూ డీసీసీ అధ్యక్షుల ఎంపికలో కార్యకర్తల అభిప్రాయాలకే అధిక ప్రాధాన్యం ఇస్తామని ఆయన తెలిపారు.కార్యకర్తల నుంచే నాయకుడిని ఎన్నుకోవాలనే ఉద్దేశంతో కాంగ్రెస్ పార్టీ అభిప్రాయ సేకరణకు శ్రీకారం చుట్టిందన్నారు.దేశంలోని 600కు పైగా జిల్లాల్లో కాంగ్రెస్ ఇదే విధానాన్ని అనుసరిస్తున్నట్లు ఆయన వెల్లడించారు.వారి అభీష్టం మేరకు డీసీసీ అధ్యక్షుల పేర్లను సేకరించి కేంద్ర నాయకత్వానికి నివేదికను పంపనున్నట్లు జోషి చెప్పారు.ఈ కార్యక్రమంలో ఆయా డివిజన్ల నాయకులు, కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

# వైఎంసిఏలో బీసీ నేతల కాగడాల ప్రదర్శన



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : బీసీ లకు 42% రిజర్వేషన్స్ అమలు చేయాలనీ డిమాండ్ చేస్తూ బీసీ జేఏసీ ఆధ్వర్యంలో ఈనెల18 న జరిగే రాష్ట్ర బంద్ విజయవంతం చేయాలనీ కోరుతూ బీసీ నేతలు కాగడాల ప్రదర్శన నిర్వహించారు. గురువారం సాయంత్రం వై ఎం సి ఏ సమీపంలోని విట్టల్ వాడి చౌరస్తా నుండి నారాయణ గూడా వరకు తెలంగాణ బీసీ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో జరిగిన కాగడాల ప్రదర్శనకు ఎంపీ, బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు, బీసీ జేఏసీ చైర్మన్ ఆర్ కృష్ణయ్య ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ తెలంగాణ బంద్ కు అందరూ కదిలి రావాలని పిలుపునిచ్చారు. ఈ బంద్ తో అగ్రకులాల గుండెలు అదరాలని అన్నారు. ఇచ్చిన హామీని కాంగ్రెస్ ప్రభుత్వం నిలుపుకాకుంటే పుట్టగతులు ఉండవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జేఏసీ మీడియా కో ఆర్డినేటర్ గుజ్జా కృష్ణ ,బీసీ విద్యార్థి సంఘం అధ్యక్షులు వేముల రామ కృష్ణ, నేతలు రామకోటి, నిల వెంకటేష్, నందగోపాల్, తదితరులు పాల్గొన్నారు.

# ఎన్‌సీసీ కార్యాలయం ప్రారంభం,

హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి: అత్యాధునిక సౌకర్యాలతో, విశాలంగా ఏర్పాటు చేసిన నేషనల్ క్యాడెట్ కోర్ (ఎన్ సీసీ) కార్యాలయాన్ని గురువారం గీతం హైదరాబాదు అదనపు ఉప కులపతి ప్రొఫెసర్ డీ.ఎస్.రావు, ఆతిథ్య-క్యాంపస్ లైఫ్ డైరెక్టర్ అంబికా ఫిలిప్ తదితరులు లాంఛనంగా ప్రారంభించారు. ఎన్నో అంశాలలో అత్యుత్తమంగా రాణిస్తూ, జాతీయ, అంత ర్జాతీయ క్యాంపులలో పాల్గొని ఇటు గీతంకు, అటు సంగారెడ్డి ఎన్ సీసీ బెటాలియన్ కు విద్యా ర్థులు మంచి పేరు తెస్తున్నారని, ఇకమీదట ఇనుమడించిన ఉత్సాహంతో మరింతగా వన్నె తేవా లని సూచించారు. ఈ కార్యక్రమంలో గీతం రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, స్పోర్ట్స్ డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ నారాయణరావు, కేర్ టేకింగ్ ఆఫీసర్ అజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# ఈ నెల 18న బీసీ జేఏసీ రాష్ట్ర బంద్

రాష్ట్ర బంద్ విజయవంతం చేయాలి

లిమల్కాజిగిరి బిసి జేఏసీ నేతల పిలుపు



మల్కాజిగిరి, మేజర్ న్యూస్ : బీసీ లకు 42 శాతం రిజర్వేషన్ సాధన కోసం వివిధ బీసీ సంఘాలతో రూపొందించిన బిసి ఐక్య కార్యా చరణ కమిటీ (బిసి జేఏసీ ) ఈ నెల 18తేదీన తలపెట్టిన రాష్ట్ర బంద్ కు అన్ని వర్గాల వారు సహకరించి విజయవంతం చేయాలని మల్కాజిగిరి అఖిలపక్షం కమిటీ నాయకులు కోరారు. ఈ మేరకు గురువారం వినాయక్ నగర్ లోని సంతోషీమాత దేవాలయం వద్ద మల్కాజిగిరి అఖిలపక్షం కమిటీ ఆధ్వర్యంలో సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...జనాభా దమాషా ప్రకారం బీసీలకు 52 శాతం రిజర్వేషన్లు ఇవ్వాల్సి ఉందన్నారు. అయితే ఇటీవల తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బీసీ లకు 42 శాతం రిజర్వేషన్ అమలు కోసం జీవో తెచ్చారని,అయితే ఇది చూసి ఓర్వలేని అగ్ర కుల ద్రోహులు కుటిలయత్నం చేశారని తెలి పారు. బీసీల రిజర్వేషన్లు అడ్డుకుంటున్న ద్రోహులకు ఇక పుట్టగతులు ఉండవని హెచ్చరించారు. బీసీల న్యాయమైన డిమాండ్ సాధన కోసం 'బంద్ పర్ జస్టిస్' పేరుతో ఈ నెల 18వ తేదీన తలపెట్టిన రాష్ట్ర బంద్ కు ప్రతి ఒక్కరూ సంపూర్ణ మద్దతునిచ్చి విజయ వంతం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకు లు వగ్గు చంద్రశేఖర్, కరణం గోపి, బత్తిని నరసింహ గౌడ్, సిపిఐ నాయకులు కాసర్ల నాగరాజు, జనసేన నాయకులు జీనుకుంట్ల రమేష్ గౌడ్, బీఆర్ఎస్ నాయకులు జోగు శ్రీనివాస్, పేపర్ శ్రీను,భిక్షపతి పటేల్, బీసీ నాయకులు పిట్టల భాస్కర్, కే.సంపత్, రాజుగౌడ్, రామాచారి, కే.అశోక్ తదితరులు పాల్గొన్నారు

# ఆకట్టుకున్న స్నిగ్ధ హంస భరతనాట్య ఆరంగేట్ర ప్రదర్శన



రవీంద్ర భారతి , మేజర్ న్యూస్ 16 : ప్రముఖ నాట్యగురు డా. నల్ల రమాదేవి శిష్యురాలు చిన్నారి కళాకారిణి స్నిగ్ధ హంస భరతనాట్య ఆరంగేట్ర ప్రదర్శన శ్రీవారి పాదాలు భరతనాట్యం, కూచిపూడి డ్యాన్స్ అకాడమీ ఆధ్వర్యంలో నాట్యగురు డా. ఎన్. రమాదేవి పర్యవేక్షణలో ర వీ ం ద్ర భా ర తి లో నిర్వహించారు.కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సినీ దర్శకుడు శ్రీరామ్ అబ్బరాజు , యూరో స్కూల్ ప్రిన్సిపాల్ విష్ణు వందన, వెర్టాఫోర్ ఇండియా (ప్రై) లిమిటెడ్ సీనియర్ డైరెక్టర్ సత్బీర్ కౌర్ పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. భారతీయ శాస్త్రీయ నృత్యం భరతనాట్యంపై ఎంతో ఆసక్తి, అనురక్తితో పిన్నవయస్సు 6వ ఏటనే నృత్యశిక్షణ ప్రారంభించిన స్నిగ్ధ ఇప్పటికే ఎన్నో ప్రతిష్టాత్మక వేదికలపై నృత్య ప్రదర్శనలు ప్రదర్శించి అవార్డులు, రివార్డులు అందుకోవడం సంతోషదాయకమన్నారు. భరత నాట్యంలో సంపూర్ణ మెళకువలు, శిక్షణపొంది ఆరంగేట్రంలోనే తన నాట్యచాతుర్యాన్ని ప్రదర్శించి అందరి మన్ననలు పొందిందన్నారు. సభకు ముందు స్నిగ్ధ హంస ముందుగా నటరాజస్వామి ప్రార్థనగీతంతో ఈనాటి తన భరతనాట్య ప్రదర్శనను ప్రారంభించి పుష్పాంజలి, తదువరి తిస్రం రాగం ఆదితాళంలో అలరిప్పుబీ హంసధ్వనిరాగం రూపకతాళంలో జతిస్వరం: స్వామి దయానంద సరస్వతి విరచిత భో శంభో కీర్తనంబీ దీక్షితార్ కీర్తన కంచదయాళదాక్షి కామాక్షి: పూర్విరాగం రూపకతాళంలో తిల్లానా అంశాలను శృతి లయబద్ధంగా ప్రదర్శించి చివరిగా మంగళంతో తన భరతనాట్య ఆరంగేట్రంను సుసంపన్నం చేసింది. గురువు డా. ఎన్.రమాదేవి కొరియోగ్రఫీ- నట్టువాంగం: చంద్రరావు గాత్రం: చంద్రకాంత్ మృదంగంబీ ఉమా వెంకటేశ్వర్లు వేణువుతో అద్భుత వాద్యసహకారం అందించి ప్రదర్శనను మరింత రక్తికట్టించారు.

# పీబీ సూర్యనగర్ కాలనీలో డ్రైనేజీ పనులు ప్రారంభం



- ఈ కాలనీకి మా నాన్న పేరు పెట్టారు
- అభివృద్ధి చేయడం నా బాధ్యత
- కార్పొరేటర్ గున్నాల సునీత శేఖర్ యాదవ్

మల్కాజిగిరి, మేజర్ న్యూస్: మౌలాలి డివిజన్ పరిధిలోని పూలపల్లి బాలయ్య సూర్యనగర్ కాలనీలో నూతనంగా చేపడు తున్న డ్రైనేజీ పనులను గురువారం స్థానిక కార్పొరేటర్ గున్నాల సునీత శేఖర్ యాదవ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ఈ కాలనీ ఏర్పాటు చేసిన సమయంలో అప్పటి జనాభా అవస రాలకు తగినట్లుగా నాలుగు అంగుళాల డ్రైనేజీ నిర్మాణం చేశారని చెప్పారు. ప్రతి యేటా పెరుగుతున్న జనాభా, ఇళ్ళు, అపార్ట్ మెంట్స్ కారణంగా డ్రైనేజీ పారుదలకు అడ్డంకిగా మారడంతో కాలనీ వాసులు డ్రైనేజీ సమస్య ను ఎదుర్కొంటున్నారని తెలిపారు. స్థానికు లు ఈ సమస్యను తన దృష్టికి తీసుకురావ డంతో ఈ సమస్యను మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్, సంబంధిత అధికారులను కలిసి వినతిపత్రం సమర్పించానని చెప్పారు. స్థానిక ఎంపీ ఈటల రాజేందర్ సహకారంతో నిధులు శాంక్షన్ చేయించానని ఆమె తెలిపా రు. దీంతో ఈరోజు కాలనీవాసులు అందరితో కలిసి సెంటర్ డ్రైనేజ్ వర్క్ ని ప్రారంభించా నని కార్పొరేటర్ సునీత శేఖర్ యాదవ్ తెలి పారు. ఈ కాలనీకి మా నాన్న పేరు పెట్టడం ద్వారా ఈ కాలనీ ఆడపడుచుగా అభివృద్ధి పరచడం ఇది నా బాధ్యత అన్నారు. ఈ పనులు పూర్తి అయిన వెంటనే రోడ్డు కూడా శాంక్షన్ తీసుకువచ్చి, అభివృద్ధి పరుస్తానని ఆమె కాలనీ వాసులకు హామీనిచ్చారు. తమ కాలనీలో డ్రైనేజీ పనులు చేప ట్టిన స్థానిక కార్పొరేటర్ కు, వాటర్ వర్క్స్ అధికారులకు, సిబ్బందికి కాలనీ వాసి, బీజేపీ మౌలాలి డివి జన్ మాజీ అధ్యక్షుడు అనిపెద్ది సాయిబాబు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పూలపల్లి బాలయ్య సూర్యనగర్ కాలనీ అధ్యక్షుడు పాండురంగ గుప్తా, జనరల్ సెక్ర టరీ మోహన్ రావు, ట్రెజరర్ రామకృష్ణ, మల్లే శ్వరరావు, అశోకచారి, సుబ్బారావు, నాగరా జు, శ్రీనివాస్, అంజిరెడ్డి, ప్రసాద్, సుబ్రహ్మ ణ్యం, కాలనీ మహిళలు లత, రాజేశ్వరి, మంజుల,పూలపల్లి బాలయ్య కాలనీ అధ్య క్షుడు గోపాల్ గౌడ్, మల్లేశ్వర రావు తదిత రులు పాల్గొన్నారు.

## అలై బలై కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు



కూకట్ పల్లి మేజర్ న్యూస్ :అలై బలై వంటి కార్యక్రమాలతో అన్ని వర్గాల వారిని ఆహ్వానించి సత్కరించడం అభినందనీయమని కూకట్ పల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు.తెలంగాణ రాష్ట్ర ఎరుకల సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన అలై బలై కార్యక్రమంలో కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, ఎరుకల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు రాములు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎరుకల సంఘం ఆత్మగౌరవ భవనంలో మాధవరం కృష్ణారావు శాలువతో ఘనంగా సన్మానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఎరుకల కులస్తుల కోసం ఆత్మగౌరవ భవనం నిర్మించుకునేందుకు భూమిని కేటాయించడంతో పాటు భవన్ నిర్మాణానికి సహకారం అందించిన విషయాన్ని ఈ సందర్భంగా వారు గుర్తు చేసుకున్నారు. కార్యక్రమంలో ఎరుకల సంఘం రాష్ట్ర నాయకులు తదితరులు పాల్గొన్నారు.



జూబ్లీహిల్స్ బిజెపి అభ్యర్థిగా పోటీ చేస్తున్న లంకల దీపక్ రెడ్డికి బీజేపీ రాష్ట్ర పార్టీ కార్యాలయంలో బీ–ఫారం అందజేసిన తెలంగాణ బిజెపి అధ్యక్షులు ఎన్. రాంచందర్ రావు, జూబ్లీహిల్స్/ మేజర్ న్యూస్

# జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్ల కోసం కేంద్ర ప్రభుత్వం రాజ్యాంగ సవరణ చేయాలి

- ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లను రద్దు చేయాలి
- బిసి బంద్‌కు సంపూర్ణ మద్దతు
- రాజ్యాంగ పరిరక్షణ వేదిక సెక్రటరీ చోన్నోజు శ్రీనివాసులు
- టిఎంఆర్పిఎస్ అధ్యక్షులు పొట్టపెంజర రమేష్, బిసి జెఏసి కన్వీనర్ ఏ, సాయికుమార్

వనస్థలిపురం,మేజర్‌న్యూస్‌ఃఈనెల 18వ తేదీన జరిగే బిసి బందును విజయంతం చేయాలని రాజ్యాంగ పరిరక్షణ వేదిక సెక్రటరీ చెన్నోజు శ్రీనివాసులు, టిఎంఆర్పిఎస్ అధ్యక్షులు పొట్టపెంజర రమేష్, బిసి జెఏసి కన్వీనర్ ఏ. సాయికుమార్‌లు తెలిపారు. బంద్‌కు తాము సంపూర్ణ మద్దతు తెలుపుతున్నామన్నారు. శాసన నిర్మాణంలో బడ్జెట్ కెటాయింపుల్ల భాగస్వామ్యానికై అసెంబ్లీ, పార్లమెంట్ లో రిజర్వేషన్లు అంటే ఎలా అని నిలదీశారు. బిసిలకు జనాభా ప్రాతిపాదికన రిజర్వేషన్ల కోసం కేంద్ర ప్రభుత్వం రాజ్యాంగ సవరణ చేసి 9వ షెడ్యూల్‌లో చేర్చాలని బిసిలకు మరణ శాసనంగా మారిన ఈడబ్ల్యుఎస్ రిజర్వేషన్లను రద్దు చేయాలని వారు డిమాండ్ చేశారు. జూబ్లి హిల్స్ ఉప ఎన్నికల్లో రిజర్వేషన్ వ్యతిరేక పార్టీలకు అతీతంగా అభ్యర్థిని బరిలో దింపి ఐక్యత చాటాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ముదిగొండ ఎల్లేష్, దుబ్బ ఆంజనేయులు, అందుగుల నవీన్‌కుమార్, పెద్దఊర బ్రహ్మయ్య, బచ్చు రామక్రిష్ణ, మల్లెల సుజాత తదితరులు పాల్గొన్నారు.




# విద్యార్థులు సన్మార్గంలో నడవాలి : (ఎస్సై చంద్రయ్య)

### రవిప్రసాద్ గౌడ్ బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు



సీతాఫలమండి, మేజర్ న్యూస్: నైట్ యాంగిల్ సోషల్ వెల్ఫేర్ సొసైటీ వారు గురువారం రోజున ఇంద్రనగర్ రోడ్ నెంబర్ 3 లో గల కమిటీ హాల్‌లో విద్యార్థుల యొక్క రక్షణ కొరకు అవగాహన సమావేశమును రెయన్‌బో సొసైటీ వారు నిర్వహించిన సమావేశంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రవి ప్రసాద్ గౌడ్, చిలకలగూడా ఎస్సై చంద్రయ్య పాల్గొని విద్యార్థిని విద్యార్థులకు సొంత రక్షణ ఏ విధంగా చేసుకోవాలో బాల్య వివాహాలను నిరోధించే విధంగా అందరూ కూడా జరగకుండా చట్టాన్ని ఆశ్రయించాలని మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని ఎస్సై చంద్రయ్య వివరించారు. ఈ సందర్భంగా రవి ప్రసాద్ గౌడ్ మాట్లాడుతూ పిల్లలకు సెల్‌ఫోన్‌కు దూరంగా ఉంచాలని అంతేకాకుండా విద్యార్థియొక్క నడవడికని గమనిస్తూ ఉండాలని అన్నారు. ఈ యొక్క బడిలో 50 మంది పేద విద్యార్థులు విద్యని అభ్యసిస్తున్నారని వారందరికీ స్వచ్ఛంద సంస్థల ద్వారా చదువుకు ఉపయోగపడేలా సామాగ్రిని అందిస్తామని యువత సన్మార్గంలో నడవాలని రవి ప్రసాద్ గౌడ్ తెలిపారు. ఈ యొక్క కార్యక్రమం ఇంచార్జ్ ఝాన్సీ ఆధ్వర్యంలో జరగగా సమావేశంలో కో ఆర్డినేటర్ కళావతి, అధ్యాపకురాలు మౌనిక, మంజుల మరియు బీజేపీ నాయకులు ఎన్ఎస్ అజయ్ నాయుడు, పద్మారావు, రాజు, రవి తదితరులు పాల్గొన్నారు.

## 18న తేదీన రాష్ట్ర బంద్‌ను విజయవంతం చేయాలి

- పాలకులకు కోర్టులకు బిసిలు కనిపించడం లేదు
- బిసి జన చైతన్య వేదిక జాతీయ అధ్యక్షుడు డాక్టర్ దాసరి అజయ్ కుమార్ యాదవ్



వనస్థలిపురం,మేజర్‌న్యూస్‌ఃఈనెల 18వ తేదీన బిసి జెఏసి పిలుపుమేరకు బిసి కులాల హక్కుల సాధన కోసం తెలంగాణ రాష్ట్ర బంద్‌ను విజయవంతం చేయాలని బిసి జన చైతన్య వేదిక జాతీయ అధ్యక్షుడు డాక్టర్ దాసరి అజయ్ కుమార్‌యాదవ్ కోరారు. రాజకీయ పార్టీలకు, పాలకులకు, కోర్టులకు బిసిలు కనిపించకపోవడం దురదృష్టకరమన్నారు. 7 దశాబ్దాల నుంచి అగ్రవర్ణ రాజకీయ పార్టీలన్ని బిసిలను ఓట్ల కోసమే వాడుకున్నారు తప్ప బిసిల బాగోగులు పట్టించుకోలేదన్నారు. దేశ, రాష్ట్ర సంపదను సృష్టించే బిసి ప్రజలకు న్యాయస్థానాలలో న్యాయం దొరకవడం లేదన్నారు. కాంగ్రెస్ పార్టీ మొదటి నుంచి బిసిలను మోసం చేస్తుందని విమర్శించారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి కి బిసిలు కనిపించకపోవడం భాదాకరమన్నారు. విద్య, ఉద్యోగ, రాజకీయ రంగాల్లో బిసిలకు 42 శాతం రిజర్వేషన్లను అమలు చేసే వరకు బిసి జన చైతన్య వేదిక, 42 శాతం బిసి రిజర్వేషన్ల సాధన సమితి, మండల్ ఆర్మీ, హిందూ కులాల ఐక్య వేదిక, బిసి సంఘాలు, బిసి కుల సంఘాల ఆధ్వర్యంలో గ్రామ గ్రామాన పోరాటం కొనసాగిస్తామన్నారు.

# సునీతమ్మను గెలిపించాలని ఇంటింటి ప్రచారం



మల్కాజిగిరి, మేజర్ న్యూస్ : జూబ్లీహిల్స్ అసెంబ్లీ ఉపఎన్నిక ప్రచారంలో భాగంగా బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీతగోపినాథ్ ను గెలిపించాలని కోరుతూ గురువారం షేక్ పేట్ డివిజన్ లోని మారుతీనగర్ లో బూత్ నంబర్ 10 ఇంచార్జ్ గుత్తి రామచందర్ ఆధ్వ ర్యంలో వినాయక్ నగర్ డివిజన్ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ ఉప ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి మాగంటి సునీతని భారీ మెజారిటీతో గెలి పించాలని గుత్తి చందూ ఓటర్లను అభ్యర్థిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన 6 గ్యారంటీలు నేటికీ అమలు కావడం లేదన్నారు. కాంగ్రెస్ ప్రభు త్వం పాలన దాదాపు రెండు సంవత్సరాలు పూర్తవుతున్న ఆ హామీలు ఆచరణలో అమ లుకు నోచుకోవడం లేదని విమర్శించారు. ఈ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ ను ఓడిస్తేనే, కాంగ్రెస్ ప్రభుత్వం దిగి వచ్చి ఆయా సంక్షేమ పథకా లు అమలు చేస్తుందని తెలిపారు. జూబ్లీ హిల్స్ నియోజకవర్గంలో దివంగత మాజీ ఎమ్మెల్యే మాగంటి గోపినాథ్ చేసిన అభివృ ద్ధి, సంక్షేమాన్ని చూసి కారు గుర్తుకు ఓటేసి మాగంటి సునీతను గెలిపించాలని ఆయన ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు మధు సూదన్, రాజే శ్వర్ రెడ్డి, హెలియా, అవినాష్ తదితరులు పాల్గొన్నారు.



## అయ్యప్ప స్వామి పూజలో లష్కర్ జిల్లా సాధన సమితి అధ్యక్షులు పవన్ కుమార్ గౌడ్



సీతాఫలమండి, మేజర్ న్యూస్: అశ్లేష్ నక్షత్రంను పురస్కరించుకొని గురువారం అయ్యప్ప స్వామి దేవాలయంలో జరిగిన నాగరాజు పూజల్లో పాల్గొన్న లష్కర్ జిల్లా సాధన సమితి అధ్యక్షులు గుర్రం పవన్ కుమార్ గౌడ్ ఈ పూజా కార్యక్రమంలో ఆలయ అధ్యక్షులు రవి, కృష్ణ ప్రసాద్ బీఆర్ ఎస్ నాయకులు మిట్టపల్లి బాబు రావు, అశోక్ గురు స్వామి, రవీందర్ సాగర్, అశ్విన్‌లు పాల్గొన్నారు.

# మాస్కోలోని వరల్డ్ ట్రేడ్ సెంటర్‌లో గ్లోబల్ కాంగ్రెస్ మీట్





హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి: మాస్కోలో ఉన్న వరల్డ్ ట్రేడ్ సెంటర్ లో డిసెంబర్ 17, 18వ తేదీలలో మీట్ గ్లోబల్ ఎంఐసీఈ కాంగ్రెస్ 2025 జరగనుంది. వరసగా మూడోసారి జరుగుతున్న ఈ ఈవెంట్‌కు రష్యా, బ్రిక్స్, గ్లోబల్ సౌత్ దేశాల నుంచి నిపుణులు, స్పీకర్స్ హాజరవుతున్నారు. ఈ కాంగ్రెస్ ప్రధాన ఉద్దేశం నెట్‌వర్క్, సహకారం పెంచుకోవడం, కొత్త ఆలోచనలు పంచుకోవడం, తాజా ట్రెండ్స్‌పై చర్చించడం. ఈ ఈవెంట్‌లో 15 పైగా ప్రత్యేక వ్యాపార సెషన్లు ఉంటాయి. 'ఓపెన్ డైవర్సిటీ ద్వారా ఐక్యత: గ్లోబల్ గ్రోత్ కోసం కొత్త అవకాశాలు' ఈ కాంగ్రెస్ ప్రధాన అంశం. ఈ ఈవెంట్‌లో మొదటి రోజు వ్యాపార సహకారాన్ని పెంపొందించడం, ఎంఐసీఈ ఇండస్ట్రీని ముందుకు తీసుకువెళ్ళే ఇంటర్ గవర్నమెంటల్ ప్రాజెక్టులపై దృష్టి, రెండో రోజు గ్లోబల్ ట్రెండ్స్, విశ్లేషణలు, డెస్టినేషన్ మార్కెటింగ్, ఇన్సెంటివ్ ట్రావెల్, వ్యాపార వ్యూహాలు, ఆధునిక సాంకేతికతలపై విస్తృత సెషన్లు కలవు. ఇండస్ట్రీ ట్రెండ్స్‌ను తెలుసుకోవాలనుకునే వారికి, ప్రొఫెషనల్ పరిధిని విస్తరించుకోవాలనుకునే వారికి ఈ కాంగ్రెస్ ఉపయోగకరంగా ఉంటుంది. భారతదేశం, చైనా, ఆగ్నేయాసియా, ఆఫ్రికా, లాటిన్ అమెరికా, సీఐఎస్, రష్యాతో సహా విభిన్న ప్రాంతాల ప్రొఫెషనల్ ప్రేక్షకులతో నిమగ్నమవ్వడానికి ఒక వేదికగా ఇది పని చేస్తుంది. ఎక్స్‌పో జోన్‌లో 3200 పైగా ప్రీ-షెడ్యూల్డ్ అపాయింట్‌మెంట్‌లు జరుగుతుండటంతో హాజరైనవారు ప్రపంచవ్యాప్తంగా ఉన్న ఉత్తమ ఎంఐసీఈ గమ్యస్థానాలకు ప్రాతినిధ్యం వహించే ఎగ్జిబిటర్లను కలిసే అవకాశం ఉంటుంది. రాబోయే రోజుల్లో విలువైన వ్యాపార లీడ్‌లను రూపొందించడానికి, కొత్త భాగస్వామ్యాలను నిర్మించడానికి ఈ కాంగ్రెస్ సహాయపడుతుంది. ఈ కాంగ్రెస్ గత ఏడాది బ్రిక్స్ ఎడిషన్ విజయాన్ని ఆధారంగా ఏర్పాటు చేస్తున్నారు. అప్పుడు బ్రెజిల్, భారత్, చైనా సహా 17 దేశాల నుంచి 1,300 పైగా ట్రేడ్ సందర్శకులు హాజరయ్యారు. మాస్కో టూరిజం వ్యూహంలో ఎంఐసీఈ ఇండస్ట్రీని ప్రాధాన్యతగా పేర్కొన్నందున నగరం ప్రస్తుత ఐదు మిలియన్ బిజినెస్ ట్రావెలర్ల సంఖ్యను 2030 నాటికి ఎనిమిది మిలియన్ వరకు పెంచాలని లక్ష్యంగా పెట్టుకుంది. 2030 నాటికి మాస్కో వార్షికంగా 52 మిలియన్ పర్యాటకులను ఆకర్షించనుంది. అందులో 15 శాతం (సుమారు 8 మిలియన్) వ్యాపార పర్యాటకులు ఉంటారు. 2024లో పర్యాటక ఆదాయం నగర బడ్జెట్‌కు 235 బిలియన్ రూబిళ్లు దోహదపడ్డాయి. ఈ సంఖ్య 2030 నాటికి 500 బిలియన్ రూబిళ్లు చేరుకుంటుందని అంచనా. ఇది పట్టణ అభివృద్ధి, మౌలిక సదుపాయాల మెరుగుదలను మరింత ముందుకు తీసుకెళ్లనుంది. రిజిస్ట్రేషన్ కోసం డిసెంబర్ 12, 2025 వరకు రోస్ పాస్ బిజినెస్ ఫోర్టో సంప్రదించవచ్చు. మరింత సమాచారానికి దయచేసి సంప్రదించండి : 9959154371 / 9963980259

# ఏడాదిలో 1,320 మంది ప్రమాద బాధితులకు కామినేని హాస్పిటల్ సేవలు

- ఆస్పత్రిలో 24 గంటలూ అందుబాటులో అత్యవసర వైద్యం
- ప్రపంచ ట్రామాడే సందర్భంగా కామినేని వైద్యుల వెల్లడి



హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి: వాహనాలు నడిపేటప్పుడు వీలైనంతగా జాగ్రత్తలు తీసుకోవాలని.. అప్పుడే ప్రమాదాల బారి నుంచి మనకు రక్షణ లభిస్తుందని కామినేని ఆస్పత్రి వైద్యులు సూచించారు. గత సంవత్సరంతో పోలిస్తే ఈ సంవత్సరంలో ఇప్పటివరకు ప్రమాదాల సంఖ్య ఎక్కువగానే ఉందని, ఎక్కువగా 25-40 ఏళ్ల మధ్య యువత ఈ ప్రమాదాల్లో గాయపడుతుండడం ప్రమాదకర సంకేతమని హెచ్చరించారు. ప్రపంచ ట్రామా డే (అక్టోబర్ 17) సందర్భంగా నగరంలోని ప్రధాన ఆస్పత్రులలో ఒకటైన ఎల్బీనగర్ కామినేని ఆస్పత్రికి చెందిన క్రిటికల్ కేర్ విభాగం వైద్యులు గురువారం ఆస్పత్రి ప్రాంగణంలో విలేఖరులతో మాట్లాడారు. ముందుగా ఆస్పత్రికి చెందిన లికన్సల్టెంట్ క్రిటికల్ కేర్ మెడిసిన్, ఎమర్జెన్సీ విభాగాధిపతి డాక్టర్ కె. వెంకటరమణ మాట్లాడుతూ, "2024-25 సంవత్సరంలో కేవలం మా ఆస్పత్రికే 1,320 ట్రామా కేసులు వచ్చాయి. సగటున నెలకు 90 నుంచి 100 వరకు వస్తున్నాయి. వాటిలో 126 కేసుల్లో బాధితులు తీవ్రంగా గాయపడడంతో తీసుకొచ్చిన వెంటనే ఆపరేషన్ థియేటర్లకు పంపేయాల్సి వచ్చింది. 561 కేసులను ఐసీయూలో చేర్చాం. అత్యవసర పరిస్థితిలో 306 మందికి రక్తం కూడా ఎక్కించాం. వీటిలో చాలావరకు ద్విచక్ర వాహనాలు నడుపుతూ ప్రమాదాలకు గురైనవాళ్లే ఉంటున్నారు. వాహనాలు నడిపేటప్పుడు చాలా ప్రమత్తంగా వ్యవహరించాలి. ద్విచక్రవాహనంపై వెళ్లేటప్పుడు నడిపేవారితో పాటు వెనక కూర్చునేవారు కూడా తప్పనిసరిగా హెల్మెట్లు ధరించాలి. హెల్మెట్ ఉంటే ఒకవేళ ప్రమాదానికి గురైనా మెదడు చాలావరకు సురక్షితంగా ఉంటుంది. అప్పుడు ప్రాణాపాయం సంభవించే అవకాశాలు తక్కువ. శరీరంలో ఇతర భాగాలు గాయపడినా చాలావరకు ప్రాణాపాయం ఉండదు. తలకు దెబ్బతగిలితే మాత్రం ఒక్కోసారి చెప్పలేం. అందువల్ల హెల్మెట్ ధరించడం చాలా అవసరం. అలాగే రాత్రిపూట, వర్షంలో వీలైనంత వరకు వాహనాలు నడపకపోవడం మంచిది. ప్రమాదాల విషయంలో ద్విచక్ర వాహనాల కంటే కార్లలో వెళ్లడం కొంతలో కొంత నయం. దానివల్ల ప్రమాదతీవ్రత మనమీద అంత ఎక్కువగా ఉండదు. ఇటీవలి కాలంలో ప్రమాదాలకు గురవుతున్న వారిలో ఎక్కువమంది 25-40 ఏళ్ల మధ్య వయసున్న పురుషులే ఉంటున్నారు. అందులోనూ ప్రమాదాలకు గురైనవారిలో చాలామంది మద్యం తీసు కున్నట్లు తెలుస్తోంది. ముఖ్యంగా దసరా తర్వాత జరిగిన ప్రమాదాల సంఖ్య ఎక్కువే, వాటిలోని బాధితుల్లో మద్యం తాగినవారూ ఎక్కువగానే ఉన్నారు. కన్సల్టెంట్ ఎమర్జెన్సీ ఫిజిషియన్ డాక్టర్ పైళ్ల నవీన్ రెడ్డి మాట్లాడుతూ, "కామినేని ఆస్పత్రిలో అత్యవసర పరిస్థితులలో చికిత్స చేసేందుకు అన్ని సదుపాయాలూ ఉన్నాయి. మా దగ్గర ప్రత్యేకంగా ట్రామా బృందం ఒకటి ఉంటుంది. 24 గంటల్లో ఏ సమయంలోనైనా ప్రమాదానికి సంబంధించిన కేసు వస్తే వెంటనే ఎమర్జెన్సీలో చేర్చి, అప్పటికప్పుడు చేయాల్సిన చికిత్సలు చేస్తుంటారు. అదే సమయంలో కార్డియాక్ సర్జరీ, ఆర్థోసర్జరీ, న్యూరోసర్జరీ, జనరల్ సర్జరీ ఇతర విభాగాలకు చెందిన వైద్యులందరూ కూడా వచ్చి వెంటనే పరీక్షించి ఏదైనా శస్త్రచికిత్స చేయాల్సి వస్తే తక్షణమే థియేటర్కు తరలిస్తారు. 24 గంటలు పనిచేసే బ్లడ్ బ్యాంక్ కూడా ఉంటుంది అన్నారు. ఈ కార్యక్రమంలో క్రిటికల్ కేర్ విభాగానికి చెందిన డాక్టర్ శృంగల దేవీజన్, క్రిటికల్ కేర్, ఎక్మో విభాగానికి చెందిన డాక్టర్ బి. కిషన్ సింగ్ కూడా పాల్గొన్నారు.

# 18న రాష్ట్ర బంద్‌కు ఆర్టీసీ బీసీ ఉద్యోగుల సంక్షేమ సంఘం మద్దతు

హిమాయత్ నగర్ మేజర్ న్యూస్ : బీసీ జేఏసీ పిలుపుమేరకు ఈనెల 18న జరిగే రాష్ట్ర బంద్ కు తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ బీసీ ఉద్యోగుల సంక్షేమ సంఘం పూర్తి మద్దతు తెలుపుతుందని నేతలు ప్రకటించారు . ఈ మేరకు గురువారం బషీర్బాగ్ ప్రెస్ క్లబ్లో జరిగిన మీడియా సమావేశంలో బీసీ ఉద్యోగుల సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఈ నిరంజన్ మాట్లాడుతూ.. రాష్ట్రంలోని 92 డిపోల్లో లంచ్ అవర్స్ లో నిరసన కార్యక్రమాలు చేపట్టాలని పిలుపునిచ్చారు. బీసీ రిజర్వేషన్లు 42 శాతం కోసం ప్రభుత్వం విడుదల చేసిన జీవో నెంబర్ 9 పైన హైకోర్టు స్టే విధించడం సబబు కాదన్నారు. ఎన్నికల హామీ మేరకు ప్రభుత్వం బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను విద్యా, ఉద్యోగ ,ఎన్నికల్లో కల్పించాలని కోరారు. ఈ సందర్భంగా రాష్ట్ర బీసీ బందు పోస్టర్ ను నేతలు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షుడు



తిరుపతయ్య, జిహెచ్ఎంసి జోనల్ కార్యదర్శి వెంకటయ్య, హైదరాబాద్ బిసి ఉద్యోగుల సంఘం గౌరవ అధ్యక్షులు పవన్ కుమార్ గౌడ్, వెంకటేష్ గౌడ్, జి ఎస్ చారి, రఘునందన్ రావు, పవన్ కుమార్ యాదవ్ , మహేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు

# బాలసరస్వతినగర్‌లో కార్పొరేటర్ శ్రవణ్ పర్యటన



మల్కాజిగిరి, మేజర్ న్యూస్ : మల్కాజిగిరి డివిజన్ పరిధిలోని బాలసరస్వతినగర్ లో గురువారం స్థానిక కార్పొరేటర్ శ్రవణ్, అధికా రులతో కలిసి పర్యటించారు. సిరికొండ నర్సింహారెడ్డి గార్డెన్స్ వద్ద ఇటీవల చేపట్టిన నాలాను ఆయన పరిశీలించారు. ఈ నాలా ను హైడ్రా అధికారులతో డిసిల్టింగ్ చేయిం చాలని, వారితో సమన్వయ చేసుకోవాలని ఆయన జీహెచ్ ఎంసీ అధికారులకు సూచిం చారు. అదే విధంగా వాటర్ హార్వెస్టింగ్( నీటి ఇంకుడు గుంతలను) ఏర్పాటు చేయాలని ఆయన అధికారులను కోరారు. ఈ సంద ర్భంగా ఆయన శానిటైజేషన్ సమస్యలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో వర్క్ ఇన్స్పెక్టర్ రమేష్, హార్టికల్చర్ రాజు, శానిటే షన్ సూపర్వైజర్ గిరి, బిజెపి సీనియర్ నాయకులు విఠోభా, శరణప్ప, చంద్రయ్య, పావని, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# 'త్యోహార్ మేరా స్టైల్' ప్రచారం ప్రారంభించిన స్టోవ్‌క్రాఫ్ట్




ఖైరతాబాద్ మేజర్ న్యూస్ : ప్రముఖ కిచెన్ అప్లయెన్స్ సంస్థ స్టోవ్‌క్రాఫ్ట్ లిమిటెడ్ తన ప్రఖ్యాత బ్రాండ్ పిజన్ అప్లయెన్సెస్ కోసం పండుగ సీజన్‌ను పురస్కరించుకుని 'త్యోహార్ మేరా స్టైల్' పేరుతో ప్రత్యేక ప్రచారాన్ని ప్రారంభించింది. ఈ ప్రచారం భారతీయ పండుగల ఆధునిక రూపాన్ని ప్రతిబింబిస్తూ, ప్రతి కుటుంబం తమదైన శైలిలో పండుగలను ఎలా జరుపుకుంటుందో తెలియజేస్తోంది. ఈ ప్రచారాన్ని జెబెక్ కమ్యూనికేషన్స్ రూపొందించింది. డిజిటల్-ఫస్ట్ కాన్సెప్ట్‌లో రూపుదిద్దుకున్న ఈ కార్యక్రమం మెటా, యూట్యూబ్ వంటి ప్రధాన ప్లాట్‌ఫారమ్‌లలో ప్రచారం అవుతోంది. స్టోవ్‌క్రాఫ్ట్ మేనేజింగ్ డైరెక్టర్ రాజేంద్ర గాంధీ మాట్లాడుతూ, "భారతదేశ పండుగలు ఆనందం, ఐక్యత, భోజనం, కుటుంబం మాత్రమే కాదు వ్యక్తిగత వ్యక్తీకరణకు ప్రతీకలు. 'త్యోహార్ మేరా స్టైల్' ద్వారా ప్రతి ఒక్కరి ప్రత్యేక పండుగ శైలిని మేము గౌరవిస్తున్నాం" అన్నారు. మార్కెటింగ్ హెడ్ అమితాభ్ భాటియా మాట్లాడుతూ, "ప్రతి కుటుంబం పండుగలను జరుపుకునే తనదైన ప్రత్యేకత కలిగి ఉంటుంది. ఆ వ్యక్తిగత ముద్రను 'త్యోహార్ మేరా స్టైల్' ద్వారా ప్రతిబింబించాం" అన్నారు. పిజన్ బ్రాండ్‌లో ఎయిర్ ఫ్రయర్లు, హాబ్‌లు, చిమ్నీలు, ఎలక్ట్రిక్ ప్రెజర్ కుకర్లు, కాస్ట్ ఐరన్ పాత్రలు, బ్లెండర్లు, హెయిర్ డ్రయర్లు వంటి ఆధునిక గృహోపకరణాలు ఉన్నాయి. ఈ ప్రచారం బ్రాండ్ తత్వం "సూపర్ ఖుష్ హై హమ్" ను ప్రతిఫలిస్తోంది. దేశవ్యాప్తంగా 65,000కు పైగా అవుట్‌లెట్లు, 14 దేశాలకు ఎగుమతులు కలిగిన స్టోవ్‌క్రాఫ్ట్ సంస్థ, తన బ్రాండ్లైన పిజన్ మరియు గిల్మా ద్వారా భారత గృహాలలో సాంకేతికత, సౌకర్యం, సాంస్కృతిక అనుబంధాలను సమ్మిళితం చేస్తోంది.

# రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష నియామకంలో బీసీలకు అవకాశం కల్పించాలి



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : శేరిలింగంపల్లి నియోజకవర్గం రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష నియామకంలో అభిప్రయా సేకరణలో భాగంగా ఎమ్మెస్పి కన్వెన్షన, చందానగర్ లో కార్యకర్తల సమావేశం జిల్లా అధ్యక్షులు చల్ల నర్సింహా రెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి పర్యవేక్షలుగా కేరళ ఎంపీ రాబర్ట్ బ్రస్ , నియోజకవర్గం కాంగ్రెస్ ఇంచార్జ జగదీశ్వర్ గౌడ్ , శివ చరణ్ రెడ్డి పాల్గొన్నారు. అభిప్రాయ సేకరణలో భాగంగా రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షురాలు విద్యకల్పన ఏకాంత్ గౌడ్, నియోజకవర్గం సీనియర్ నాయకులు ఏకాంత్ గౌడ్ డివిజన్ ముఖ్య నాయకులు రంగారెడ్డి జిల్లా అధ్యక్ష పదవి శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని బీసీలకు కేటాయించాలని కోరారు.

## కలినారి అకాడమీ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో ఉత్సాహంగా ఇంటర్నేషనల్ చెఫ్ డే వేడుకలు



సోమాజిగూడ/మేజర్ న్యూస్: ఆరోగ్యకరమైన ఆహారము చాలా అవసరమని తెలంగాణ ప్రభుత్వ మాజీ కార్యదర్శి రాజా సదరం అన్నారు. ఆహారం అనేది నిత్య జీవితంలో ఒక భాగం అని.... ఆహారం పై పిల్లలకు అవగాహన కల్పించడం శుభపరిణామం అన్నారు. హైదరాబాద్ బేగంపేట లోని కలినారి అకాడమీ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో ఇంటర్నేషనల్ చెఫ్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర మాజీ కార్యదర్శి రాజా సదరం, కలినారి ఆఫ్ ఇండియా హెడ్ ఆఫ్ ది డిపార్ట్మెంట్ అక్షయ కులకర్ణి, కలినారి అకాడమీ ఆఫ్ ఇండియా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులకు ...ఎలాంటి ఆహారం తీసుకోవాలి అనే దానిపై అవగాహన కల్పించడంతోపాటు రక్తదాన శిబిరం నిర్వహించారు. ప్రతి ఏడాది అక్టోబర్ 20 న ఇంటర్నేషనల్ చెఫ్ డే నిర్వహిస్తున్నారు ప్రతి సంవత్సరం ఒక్కొక్క థీమ్ తో నిర్వహిస్తారు. ఏడాది ఫుడ్ ఎక్స్ ఫ్లోర్ థీమ్ పేరుతో నిర్వహిస్తున్నట్లు కలినారి అకాడమీ అకాడమీ ఆఫ్ ఇండియా హెడ్ ఆఫ్ ది డిపార్ట్మెంట్ అక్షయ కులకర్ణి తెలిపారు. ఆరోగ్యకరమైన ఆహారం ఏ విధంగా తయారు చేసుకోవాలి.... ఎలాంటి ఆహారం ఆరోగ్యం ఇస్తుంది అనే విషయాలను పిల్లలకు అవగాహన కల్పిస్తున్నట్లు చెప్పారు. ఆరోగ్యకరమైన ఆహారం ఎలా తయారు చేసుకోవాలో .... పిల్లలకు తయారీ చేసి చూపించినట్లు ఆయన చెప్పారు. మరి ముఖ్యంగా మంచి ఆరోగ్యం ఉండాలంటే మిల్లెట్స్ ప్రధాన భూమిక పోషిస్తాయని తెలిపారు. భవిష్యత్తులో మంచి ఆరోగ్యాన్ని పిల్లలకు అందించాలన్నదే ఈ కార్యక్రమ ప్రధాన ఉద్దేశం అని ఆయన వివరించారు.

# బీఆర్ఎస్‌కి మరో షాక్..!

### బీఆర్ఎస్ నుండి కాంగ్రెస్‌లో చేరిక




జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్:బీ బీఆర్ఎస్ కు షాకుల మీద షాకులు తగులుతున్నాయి. పలువురు నేతలు బీఆర్ఎస్ ను విడిచి కాంగ్రెస్ పార్టీ చేరుకున్నారు. యూసుఫ్‌గూడ, శ్రీకృష్ణా నగర్ డివిజన్‌కు చెందిన సీనియర్ బీఆర్ఎస్ నాయకురాలు, మూడేళ్లుగా శ్రీవేంకటేశ్వర ఆలయ ట్రస్ట్ బోర్డు సభ్యురాలిగా ఉన్న ఆది లక్ష్మి తో పాటు వెంకటేశ్వర రెడ్డి, కుమారి, అనిత, జలజ, రేణుక, తేజ కుమారి మరియు మరికొందరు నేతలు తెలంగాణ పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, తెలంగాణ ఏఐసీసీ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో జూబ్లీహిల్స్ కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్, డిసిసి అధ్యక్షులు అనిల్ కుమార్ యాదవ్, ఇతర ఇంచార్జి మంత్రులు పాల్గొన్నారు. బీఆర్ఎస్ కు ఇలా షాకుల మీద షాకులు తగులుతుండటం జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో ప్రస్తుతానికి హాట్ టాపిక్‌గా మారింది.

# 18న బీసీల రాష్ట్ర బంద్‌కు పలు సంఘాల మద్దతు

హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : జీవో నెంబర్ 9 పైన హైకోర్టు స్టే విధించి స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్లను అమలు కాకుండా చేయడం దురదృష్టకరమని బీసీ జేఏసీ కో చైర్మన్ నారగోని అన్నారు. గురువారం బషీర్బాగ్ ప్రెస్ క్లబ్లో మహా జనసేన, బహుజన ముక్తి పార్టీ ,తెలంగాణ బీసీ మహిళా జేఏసీ లు సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో ఆయా సంఘాల నేతలు బేషరతుగా రాష్ట్ర బందుకు మద్దతు తెలిపారు. ఎన్నికల హామీ మేరకు బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించిన తర్వాతనే కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలకు వెళ్లాలని డిమాండ్ చేశారు. రిజర్వేషన్లు వచ్చేవరకు రాష్ట్రంలో తమ ఆందోళనలు కొనసాగుతూనే ఉంటాయని వారు హెచ్చరించారు. ఆయా సంఘాల నేతలు ఈ సమావేశంలో బంద్ పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సమావేశంలో మహా జనసేన అధ్యక్షుడు తీగల ప్రదీప్ గౌడ్, బీసీ మహిళా జేఏసీ చైర్మన్ భాగ్యలక్ష్మి తదితర బీసీ నేతలు నేతలు పాల్గొన్నారు.



# నేడు ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ శిబిరం



నిజాంపేట్ మేజర్ న్యూస్ : బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్, రీసెర్చ్ ఇన్స్టిట్యూట్ వారి సౌజన్యంతో మందలపు సాయి బాబు చౌదరి ఆధ్వర్యంలో ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ శిబిరం నిర్వహించనున్నారు. సర్దార్ పటేల్ నగర్ కాలనీ రోడ్ నెంబర్ 20 ప్లాట్ నెంబర్ 127 నందు ఉదయం 10:00 నుండి సాయంత్రం 5:00 గంటల వరకు క్యాన్సర్ స్క్రీనింగ్ నిర్వహించబడుతుందని సాయి బాబు చౌదరి తెలిపారు. స్త్రీ పురుషులు అందరూ కూడా ఈ సదావకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు.

## ముఖ్యమంత్రికి దీపావళి శుభాకాంక్షలు - సదర్ సమ్మేళనం ఆహ్వాన పత్రిక అందజేత



సోమాజిగూడ/మేజర్ న్యూస్: తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనముల రేవంత్ రెడ్డి ని గురువారం రాజ్యసభ సభ్యులు అనిల్ కుమార్ యాదవ్ మర్యాదపూర్వకంగా కలిసి దీపావళి పర్వదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా పండుగ మరుసటి రోజున 21 సాయంత్రం 7:00 గంటలకు ఖైరతాబాద్‌లో మంగళారపు చౌదరి యాదయ్య యాదవ్ %ఉ% బ్రదర్స్ ఆధ్వర్యంలో ప్రతి ఏటా నిర్వహించబడే సదర్ సమ్మేళనంకు ముఖ్యమంత్రిని ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ఖైరతాబాద్ కార్పొరేటర్ విజయా రెడ్డి, మంగళారపు మహేష్ యాదవ్, మంగళారపు రాజు యాదవ్, మంగళారపు మధుకర్ యాదవ్, మంగళారపు మల్లికార్జున యాదవ్, మంగళారపు దుర్గాప్రసాద్ యాదవ్, మంగళారపు శ్రీనివాస్ యాదవ్‌లు పాల్గొన్నారు.సదర్ సమ్మేళనం ఖైరతాబాద్ ప్రాంతంలో ప్రతి ఏడాది జరిగే సాంప్రదాయ వైభవంగా కొనసాగుతూ, యాదవ్ సమాజ ఐక్యతకు ప్రతీకగా నిలుస్తోందని వారు ఈ సందర్భంగా ముఖ్యమంత్రి తో అన్నారు.

# వైద్య విద్యార్థికి ఆర్థిక సాయం




నిజాంపేట్ మేజర్ న్యూస్ : హార్ట్ టూ హెల్ప్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో గురువారం దాత విద్యుత్ శాఖలో అసిస్టెంట్ ఇంజనీర్ గా పని చేస్తున్న జి. స్వప్న సహకారంతో వైద్య విద్యార్థి గుజ్రాల్ కి రూ. 15,000 ఆర్థిక సాయం అందిస్తున్నట్లు ట్రస్ట్ అధ్యక్షులు మూడే రవి నాయక్ తెలిపారు. నల్లగొండ జిల్లా, చిన్న సూరారం గ్రామానికి చెందిన అనుములపురి సుధాకర్ కుమారుడు ఏ.గుజ్రాల్ విద్యాభ్యాసం ప్రభుత్వ రంగంలో చదివి ఇటీవల విడుదలైన నీట్ లో 378 మార్కులు సాధించి ప్రభుత్వ మెడికల్ కాలేజ్, గద్వాల్ సీటు సాధించాడు. తండ్రి డ్రైవింగ్ చేస్తూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు. ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న కుటుంబానికి ఆసరాగా నిలబడి స్వప్న సహకారంతో రూ.15 వేలు ఆర్థిక సాయం అందించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఏ.గుజ్రాల్ కుటుంబ సభ్యులు ఆర్థిక సహాయం చేసిన జి. స్వప్నకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

# జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాలి

### గడ్డమీది బాలరాజు



కొంపల్లి మేజర్ న్యూస్ : జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాలని, లేనిపక్షంలో ఆందోళన చేస్తామని గడ్డమీది బాలరాజు హెచ్చరించారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గం యూనియన్ సర్వ సభ్య సమావేశం, నూతన కమిటీ ఎన్నికలు గురువారం సూరారంలోని వీఐపీ ఫంక్షన్ హాల్లో జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిధిగా హాజరైన టీయూడబ్ల్యూజే (ఐజేయు) మేడ్చల్ జిల్లా అధ్యక్షులు గడ్డమీది బాలరాజు గౌడ్ మాట్లాడుతూ వర్కింగ్ జర్నలిస్టులకు ఆరోగ్య భద్రత కోసం కార్పొరేట్ వైద్యం అందించేలా ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకోవాలన్నారు. జర్నలిస్టులు ఐక్య మత్యంతో ఉండి సమస్యలను పరిష్కరించు కుందామన్నారు. జర్నలిస్టుల పక్షపాతిగా పని చేస్తున్న సంఘం మనదేనని తెలిపారు. ఈ సంఘం సభ్యులుగా ఉనందుకు గర్వపడాలని తెలిపారు. జర్నలిస్టులకు తను ఎప్పుడు అండగా ఉంటానని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి సాయిబాబా, కోశాధికారి శేషారెడ్డి, కుత్బుల్లాపూర్ ప్రెస్ క్లబ్ మాజీ అధ్యక్షులు శేఖర్, వెంకట్, సిరిగిరి శ్రీనివాస్, నాగేంద్ర చారి, సీనియర్ జర్నలిస్టులు రామారావు, అనిల్, గౌస్, లాలయ్య తదితరులు పాల్గొన్నారు. లినూతన కమిటీ సర్వ సభ్య సమావేశం అనంతరం నూతన కమిటీ సభ్యులను ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షులుగా గోలిపల్లి దయాకర్ రెడ్డి, కార్య నిర్వాహక అధ్యక్షులు సాయిబాబా, ఉపాధ్యక్షులు సీతారామ రావు, కలికి మూర్తి, శ్రీధర్, సురేష్, ప్రధాన కార్యదర్శిగా రెడ్డె బోయిన మల్లేష్ యాదవ్, కార్య నిర్వాహక కార్యదర్శులుగా బేరోజు రణ దేవ్, శేషారెడ్డి, సంయుక్త కార్యదర్శులుగా శ్రీనివాస్, ప్రవీణ్, ఎల్లం పల్లి నర్సింహులు, అన్వర్, కోశాధికారిగా శివ శర్మ, సలహాదారులుగా శేఖర్ గుంటూరు, గౌస్ మొయినుద్దీన్, నాగేంద్ర చారీ, కె. వెంకట్, లాలయ్య, సిరిగిరి శ్రీనివాస్, కుంట అనిల్, కార్యవర్గ సభ్యులుగా లక్ష్మణ్, సంతోష్, ఎండి లియాకత్ అలీ, గ్రంధాలు, నవీన్ రాజు, సంతోష్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

# సంఘటన్ శ్రీజన్ అభియాన్ కార్యక్రమం



జీడిమెట్ల మేజర్ న్యూస్ : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని బహదూర్ పల్లి మేకల వేంకటేశం ఫంక్షన్ హాల్ లో సంఘటన్ శ్రీజన్ అభియాన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏఐసీసీ అబ్జర్వర్ డా. అంజలి నింబాల్కర్ తో కలిసి మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ పాల్గొన్నారు. అనంతరం ఏఐసీసీ అబ్జర్వర్ డా. అంజలి నింబాల్కర్ నియోజకవర్గం నాయకులకు, కార్యకర్తలకు పార్టీ బలోపేతానికి కావలసిన జిల్లా నాయకుడిని ఎంచుకోవడానికి వ్యక్తిగతంగా అభిప్రాయ సేకరణ తీసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ నియోజకవర్గం నాయకులతో, కార్యకర్తలతో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకత్వాన్ని బలపరిచే నాయకుడిని అనునిత్యం పార్టీ విధివిదానలను, కార్యకర్తలకు అండగా ఉండే నాయకున్ని ఎంచుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షులు హరివర్ధన్ రెడ్డి, ఇంచార్జ్ కోలన్ హనుమంత్ రెడ్డి, టీపీసీసీ సభ్యులు నర్సారెడ్డి భూపతిరెడ్డి, బొంగునూరు శ్రీనివాసరెడ్డి గ్రంథాలయ సంస్థ చైర్మన్, బొంగునూరు ప్రభాకర్ రెడ్డి, బొంగునూరు కిషోర్ రెడ్డి యువజన కాంగ్రెస్ నాయకులు, కందాడి శివారెడ్డి, కూన శ్రీనివాస్ గౌడ్, జిమ్మీ దేవేందర్ ఎక్స్ సర్పంచ్, ఆగం పాండు ఎక్స్ కార్పొరేటర్, ఏనుగుల శ్రీనివాస్ రెడ్డి ఎక్స్ కార్పొరేటర్, సిహెచ్ బుచ్చిరెడ్డి, ఇంద్రజిత్ రెడ్డి మాజీ కార్పొరేటర్, సొంటి రెడ్డి పున్నారెడ్డి టిపిసిసి మాజీ సెక్రెటరీ, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్, బొబ్బ రంగారావు మాజీ కౌన్సిలర్, జహంగీర్ బాయ్, బైరి శివకుమార్, ఎక్స్ సర్పంచ్ కావలి గణేశ్, దుర్గారావు, మౌనిష్ యాదవ్ యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్, బాలప్ప, మోతే శ్రీనివాస్, కృష్ణ యాదవ్, నర్సింగరావు, కూన రాఘవేంద్ర గౌడ్, షాకీర్, మధు, పద్మ, లావణ్య, కిషోరి, కరుణ, రమేష్ మంజుల్కర్, అరవ వెంకట్, మల్లం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ కార్మిక శాఖ స్థలాన్ని కబ్జా చేస్తే ఊరుకునే ప్రసక్తే లేదు

## బిజెపి సికింద్రాబాద్ పార్లమెంట్ జాయింట్ కన్వీనర్ వినయ్ కుమార్



ముషీరాబాద్ మేజర్ న్యూస్ :గాంధీ నగర్ లో ప్రభుత్వ కార్మిక శాఖ స్థలాన్ని కబ్జా చేయాలని కొంతమంది నాయకులు చూస్తున్నారని ప్రభుత్వ స్థలానికి కబ్జా చేస్తే ఊరుకునే ప్రసక్తి లేదని బిజెపి సికింద్రాబాద్ పార్లమెంట్ జాయింట్ కన్వీనర్ వినయ్ కుమార్ తెలిపారు. ఈ మేరకు గురువారం కార్పొరేటర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వినయ్ కుమార్ మాట్లాడుతూ. గాంధీనగర్ 1966లో కార్మిక శాఖ అనసూయ అనే మహిళకు కార్మిక శాఖకు సంబందించిన దాదాపు 350 గజాల ఏడు కోట్ల విలువచేసే స్థలాన్ని జవహర్ స్కూల్ నడుపుకోవడానికి లీజుకు ఇచ్చారన్నారు. లీజు స్థలంలో గత పది సంవత్సరాలుగా పాఠశాలను నడపకుండా మూసివేసి అనసూయ అనే మహిళ ఆ స్థలాన్ని తమ కుటుంబీకుల పేరుపై పవర్ ఆఫ్ అటార్నీ చేయించిందని ఆరోపించారు. ఇదంతా స్థానిక నాయకుని కనుసన్నలో జరగడంతో మహిళ కుటుంబ సభ్యులు వద్ద నుంచి గాంధీనగర్ లోని ప్రముఖ నాయకుడు స్థలాన్ని తీసుకొని దానిని వ్యాపార సముదాయాలకు వాడుకుంటున్నాడు. కార్మిక శాఖ అనుమతి లేకుండా ప్రభుత్వ స్థలాన్ని అక్రమంగా కబ్జా చేయడమే కాకుండా తప్పుడు పత్రాలు సృష్టించి దానిలో వ్యాపార సముదాయాలు నిర్వహించడం పై కార్మిక శాఖ కార్యాలయంలో పలుమార్లు ఫిర్యాదు చేసిన అధికారులు నిర్లక్ష్యం విడి ప్రభుత్వ కార్మిక స్థలం లో కార్మిక శాఖ కు సంబంధించిన బోర్డు ను ఏర్పాటు చేశారు.దీని పై స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

# పేట్ డివిజన్‌లో బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీత గోపినాధ్ ప్రచారం

## బోధన్ మాజీ ఎమ్మెల్యే షకీల్ సతీమణి ఆయేషా ఇంటింటా ప్రచారం



జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్:బీ సమాజంలో మార్పు తీసుకు రావాలంటే మహిళా చైతన్యమే ప్రధాన ఆయుధంగా పనిచేస్తుందని జూబ్లీహిల్స్ బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మాగంటి సునీత గోపినాధ్ దిశానిర్దేశం చేశారు. గురువారం



బోధన్ మాజీ ఎమ్మెల్యే షకీల్ సతీమణి, పార్టీ నాయకురాలు ఆయేషా తో కలిసి షేక్ పేట్ డివిజన్ లోని సీతానగర్ లో డ్వాక్రా గ్రూప్ సభ్యులతో మమేకమై వారి కష్టసుఖాలను అడిగి తెలుసుకున్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో కేసీఆర్ నాయకత్వంలో డ్వాక్రా మహిళా సంఘాలు ఎంతో బలోపేతమయ్యాయన్నారు. కాంగ్రెస్ హయాంలో డ్వాక్రా మహిళా సంఘాలు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయన్నారు. డ్వాక్రా మహిళా సంఘాలకు పూర్వ వైభవం రావాలంటే బీఆర్ఎస్ ను గెలిపిద్దామన్నారు.

# సి.పి.ఆర్.పై డాక్టర్స్‌కు-పారా మెడికల్ సిబ్బందికి ప్రత్యేక అవగాహన కార్యక్రమం- ప్రొ.డి. మహేశ్వర్‌రెడ్డి



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః అత్యవసర పరిస్థితుల్లో ప్రాణాలను కాపాడేందుకు ఉపయోగపడే సి.పి.ఆర్.పై ప్రతి ఒక్కరు తగిన అవగాహన కలిగి ఉండాలని ఫ్రొ. డా. మహేశ్వర్‌రెడ్డి అన్నారు. గురువారం గాంధీ మెడికల్ కాలేజీ,సికింద్రాబాద్ అలుమ్ని సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన సి.పి.ఆర్. అవగాహన సదస్సులో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయంలో .జిల్లా మీడియా అధికారి జక్కుల రాములుతోకల్సి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఫ్రొ. డా. మహేశ్వర్‌రెడ్డి సి.పి.ఆర్. అవగాహన వారోత్సవాల్లో భాగంగా ఈ సమావేశ మందిరంలో ప్రభుత్వ ఆసుపత్రుల మెడికల్ సూపరింటెండెంట్ సిబ్బంది,60 మంది పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని డి.ఎం.అండ్ హెచ్.ఓ. డా. వెంకటి ఆదేశాలమేరకు సి.పి.ఆర్.పై అవగాహన కార్యక్రమంను ఏర్పాటుచేసి,సి.పి.ఆర్.పై అవగాహన కల్పించడం జరిగిందన్నారు. అలాగే కార్డియోఫల్మనరి రిససిటేషన్‌పై ప్రతి ఒక్కరికి అవగాహన



ఉన్నట్ల యితే అత్యవసర పరిస్థితుల్లో వ్యక్తుల ప్రాణాలను ఏలా కాపాడ గలమె అనే విషయాన్ని గ్రహిస్తే, ఆపదలో ఉన్న వ్యక్తిని రక్షించు టలకు వీలు కలుగుతుందన్నారు. ఈ సందర్భంగా ఫ్రొ. డా. మహేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ వ్యక్తి శ్వాస తీసుకోవడంలేదా గుండె కొట్టుకోవడం మందగించినప్పుడుచేసే అత్యవసర ప్రథమ చికిత్స,గుండెపోటు,లేదా ఇతర ఆకస్మాత్తుగా సంభవించే సంఘటనలవంటి అత్యవసర పరిస్థితుల్లో సి.పి.ఆర్.చేయడం చాలా ముఖ్యమన్నారు. ప్రజలకు సి.పి.ఆర్. పద్ధతులను నేర్పడంవల్ల అత్యవసర పరిస్థితుల్లో సమర్ధవంతంగా స్పందించగలరన్నారు. ఈ కార్యక్రమంలో డా. చైతన్య,డా. శ్రీనివాస్‌రావు, మెడికల్ సూపరింటెండెంట్ గోల్కొండ ఆసుపత్రి తరపున ,డా. శ్రీధర్‌బాబు, డిప్యూటీ సివిల్ సర్జన్ డా. అరుణ్‌కుమార్, ,హరిప్రియ,ప్రజ్ఞ,వైద్యులు,పారా మెడికల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పర్యావరణంపై అవగాహన




హయత్ నగర్, మేజర్ న్యూస్: హయత్ నగర్ డిగ్రీ కాలేజీలో విద్యార్థులకు పర్యావరణం పై అవగాహన కల్పించేందుకు కళాశాల ఆవరణలో క్యాంపస్ ఎక్కువ బజార్ను ఎకో క్లబ్ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహిస్తున్నట్లు కాలేజీ ప్రిన్సిపల్, ఎకో క్లబ్ చైర్మన్ సురేష్ బాబు తెలిపారు. ఆర్గానిక్ ఆహార పదార్థాల ఉత్పత్తులపై విద్యార్థుల్లో అవగాహన కల్పిస్తామని డాక్టర్ యాదగిరి పేర్కొన్నారు. కార్యక్రమంలో కాలేజ్ వైస్ ప్రిన్సిపల్ శ్రీనివాసరెడ్డి, ఇందిరా, ప్రొఫెసర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే గాంధీకి శుభాకాంక్షల వెల్లువ



చందానగర్,మేజర్ న్యూస్ : ఎమ్మెల్యే గాంధీ జన్మదినం సందర్భంగా మియాపూర్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఆరెకపూడి గాంధీని గురువారం కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్, మియాపూర్ డివిజన్ నాయకులు, కార్యకర్తలు, ప్రజా ప్రతినిధులు, నాయకులు,కాలనీ వాసులు మర్యాదపూర్వకంగా కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

# హీలిక్స్ హాస్పిటల్ వద్ద ఉన్న యు-టర్న్‌ను మార్చిన ట్రాఫిక్ పోలీసులు





మియాపూర్,మేజర్ న్యూస్ : శేరిలింగంపల్లిలోని మియాపూర్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న మదీనాగూడ హీలిక్స్ హాస్పిటల్ వద్ద యు-టర్న్‌ను మార్చినట్లు ట్రాఫిక్ సీఐ ప్రశాంత్ తెలిపారు. మదీనాగూడ హీలిక్స్ హాస్పిటల్ వద్ద ట్రాఫిక్ చాలా నెమ్మదిగా కొనసాగుతున్నట్లు పరిశీలించామని అన్నారు. అందులో భాగంగానే ట్రాఫిక్ క్రమబద్దీకరణకు గాను అక్కడ ఉన్న యు-టర్న్‌ను మరో చోటుకు మార్చినట్లు తెలిపారు. హీలిక్స్ హాస్పిటల్ వద్ద ఉన్న యు-టర్న్‌ను అక్కడే ఉన్న సౌత్ ఇండియా షాపింగ్ మాల్ వద్దకు మార్చామని తెలిపారు. వాహనదారులు ఈ విషయాన్ని గమనించి ట్రాఫిక్ సజావుగా సాగేందుకు సహకరించాలని కోరారు.

సూర్య
www.suryaa.com
విలేకరులు కావలెను
కావలసిన సెంటర్లు
ఉప్పల్, నాచారం, మల్లాపూర్, కాప్రా
ఆసక్తి గల అభ్యర్థులు
సిటీ ఇన్‌ఛార్జ్ : నాగభూషణం, హెచ్‌ఆర్
9494662279
నంబర్‌ను సంప్రదించగలరు.
సూర్య కార్యాలయం
Surya Soudha, Plot No.185, Siddi Vinayaka Nagar,
Opp: Hi-Tech City, Near YSR Statue, 100 Ft. Road,
Madhapur, Hyderabad - 500 072

# బీసీ రిజర్వేషన్‌ల బంద్‌కు మాస్ పూర్తి మద్దతు : అధ్యక్షుడు కటకం నర్సింగరావు

● బీసీ ల కోసం 42 శాతం రిజర్వేషన్ల బంద్ చారిత్రాత్మక ఘట్టం ● 42 శాతం రిజర్వేషన్లు అమలు చేస్తే చరిత్రలో లిఖించదగ్గ అద్భుతం ● బీసీలను చైతన్యం చేసేందుకే మన ఆలోచన సాధన సమితి స్థాపించాం ● తెలంగాణ రాష్ట్రంలో బీసీ నినాదాలు ప్రతి మనిషికి చేరుస్తాం ● నేడు ప్రధాన కార్యాలయ అధికారులకు బందుకు సహకరించాలని కోరుతాం ● మాస్ గౌరవాధ్యక్షుడు నుండి గౌరవ అధ్యక్షులు నుండి కార్యవర్గ సభ్యుడి వరకు బంద్‌లో పాల్గొంటారు



హైదరాబాద్, మేజర్‌న్యూస్ : తెలంగాణ రాష్ట్రంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన బీసీ రిజర్వేషన్ ల అమలును డిమాండ్ చేస్తూ తలపెట్టిన బందుకు మన ఆలోచన సాధన సమితి (మాస్) అధ్యక్షుడు కటకం నర్సింగరావు పూర్తి మద్దతు ఇస్తున్నట్లు తెలిపారు. ఇది బీసీ రిజర్వేషన్ ల బంద్ మాత్రమే కాదని, బీసీల హక్కును చరిత్రలో లిఖించదగ్గ ఆత్మగౌరవ బంద్ అని అన్నారు. దీనికి సంబంధించి మన ఆలోచన సమితి (మాస్) సమావేశం జరిగిందన్నారు. బంద్ విజయవంతం చేయడానికి మాస్ గౌరవాధ్యక్షుడు మొదలుకొని కార్యవర్గ సభ్యుని వరకు పూర్తిగా సహకరిస్తారని తెలిపారు. ఈ సమావేశంలో మాస్ గౌరవ అధ్యక్షులు గడ్డం నరసింహ గౌడ్, దొంత ఆనందం, పూస నరసింహ,ఉపాధ్యక్షులు దేవేందర్ జి, విద్యాసాగర ముదిరాజ్, ప్రధాన కార్యదర్శి బచ్చ బోయిన శ్రీనివాసులు ముదిరాజ్, ప్రచార కార్యదర్శి పెద్దవూర బ్రహ్మయ్య, గుణగంటి చంద్రశేఖర్, రామచంద్ర గౌడ్, కేశవ్ తదితరులు పాల్గొన్నారు.

# గౌతమ్ గౌడ్ జన్మదిన వేడుకలు

## పాల్గొన్న ఎమ్మెల్యే గాంధీ



హఫీజ్ పెట్,మేజర్ న్యూస్ : హఫీజ్‌పేట్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ సీనియర్ నాయకుడు గౌతమ్ గౌడ్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో పిఏసి చైర్మన్, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ, మియాపూర్ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్, హైదర్‌నగర్ కార్పొరేటర్ నార్నె శ్రీనివాస్, చందానగర్ డివిజన్ నాయకుడు రఘునాథ్ రెడ్డి పాల్గొని వికలాంగులకు వీల్ చైర్లు, ఆశా వర్కర్లకు, అంగన్వాడి టీచర్లకు, ఆయాలకు చీరలను పంపిణీ చేశారు. ఈ వేడుకల్లో కాలనీవాసులు, యూత్ అసోసియేషన్, గ్రామస్తులు, బస్తీ వాసులు పాల్గొని గౌతమ్ ని గజమాలతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

# 15 రోజుల్లో రూ.3.20 కోట్ల విలువైన 1061 మొబైల్ ఫోన్లు స్వాధీనం

## బాధితులకు అందజేసిన సైబరాబాద్ పోలీసులు







గచ్చిబౌలి,మేజర్ న్యూస్ : సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలోని పోలీస్ స్టేషన్ల పరిధిలో దొంగతనం అయిన, పోగొట్టుకున్న 1061 ఫోన్లు గురువారం బాధితులకు అప్పగించారు. అందజేశారు. సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలో దొంగతనానికి గురైన సుమారు రూ.3.20 కోట్ల విలువైన 1061 మొబైల్ ఫోన్లను సైబరాబాద్ క్రైమ్ డీసీపీ ముత్యంరెడ్డి బాధితులకు అప్పగించారు. వీటిలో ఐఫోన్లతో పాటు పలు విలువైన స్మార్ట్‌ఫోన్లు ఉన్నాయి. కొందరి ఫోన్లు సంవత్సరం తర్వాత దొరకగా, మరికొన్ని కేవలం 15 రోజుల్లోనే రికవరీ కావడం విశేషం. పోగొట్టుకున్న ఫోన్లు తిరిగి పొందిన బాధితులు ఆనందం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా సైబర్ క్రైం డీసీసీ ఎ. ముత్యం రెడ్డి మాట్లాడుతూ.. రోజురోజుకు సైబర్ క్రైంలు పెరిగిపోతున్నాయి. రద్దీ ప్రాంతాల్లో సెల్?ఫోన్ చోరీలు జరుగుతున్నాయి. సెల్ ఫోన్లు దొంగిలించి తక్కువ రేట్లకు అమ్ముతున్నారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలి. ఆన్ లైన్ పేమెంట్లు చేసే సమయంలో కూడా జాగ్రత్తగా ఉండాలని సూచించారు. పోలీసుల డ్రెస్ వేసుకొని మోసాలకు పాల్పడుతున్న నకిలీల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోరారు. దొంగ సొమ్ములను ఎవరు కొనవద్దు అవి కొన్నా, మీ దగ్గర ఉన్నా నేరమే అని అన్నారు. యూపీఐ పేమెంట్ చేసేటప్పుడు కూడా జాగ్రత్తగా వ్యవహరించాలని, చుట్టుపక్కల సీసీ కెమెరాలు ఉన్నాయా, లేదా ఎవరైనా గమనిస్తున్నారా అన్నది పరిశీలించాలని అన్నారు. అలాగే యాప్స్‌తో జాగ్రత్తగా ఉండాలని, సైబర్ నేరాలు జరిగితే 1930 డయల్ చేయాలని డీసీపీ సూచించారు.ఈ ఆపరేషన్‌లో అత్యుత్తమంగా పనిచేసిన క్రైమ్స్-1 ఎడిసిపి రామ్ కుమార్, సిసిఎస్ ఎసిపి కె. నాగేశ్వర్ రావు, మాదాపూర్ సిసిఎస్ ఇన్‌స్పెక్టర్ సంజీవ్, శంషాబాద్ సిసిఎస్ ఇన్‌స్పెక్టర్ కె. రవి కుమార్, బాలానగర్ సిసిఎస్ ఇన్‌స్పెక్టర్ ఎ. రవికుమార్, మేడ్చల్ సిసిఎస్ ఇన్‌స్పెక్టర్ దాలినాయుడు, రాజేంద్రనగర్ సిసిఎస్ ఇన్‌స్పెక్టర్ పి. రాజేష్‌తో పాటు వారి ఎఎస్ఐలు, హెడ్ కానిస్టేబుళ్లు, కానిస్టేబుళ్లు మరియు మొత్తం సిసిఎస్ బృందం యొక్క అంకితభావ కృషిని డీసీపీ క్రైమ్స్ ఎ. ముత్యం రెడ్డి ప్రశంసించారు.

# విద్యార్థులు పౌష్టికాహారం తీసుకోవాలి





హయత్ నగర్, మేజర్ న్యూస్: ప్రపంచ ఆహార దినోత్సవం సందర్భంగా గురువారం హయత్ నగర్ ప్రభుత్వ పాఠశాలలో ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా హయత్ నగర్ కు చెందిన వాసవి క్లబ్ సభ్యులు రూ.70 వేల విలువైన వాటర్ ప్లాంట్ ను విరాళంగా అందజేశారు. ఈ వాటర్ ప్లాంట్ ను ఎంఈఓ శ్రీనివాస్ ప్రారంభించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఆటోనగర్ కాలుష్య సమస్యపై తక్షణ చర్యలు తీసుకోవాలి



హయత్ నగర్, మేజర్ న్యూస్: ఆటోనగర్ కాలుష్య సమస్యపై తక్షణమే చర్యలు తీసుకోవాలని జిహెచ్ఎంసి డిప్యూటీ ఫ్లోర్ లీడర్, స్థానిక కార్పొరేటర్ కొప్పుల నరసింహారెడ్డి డిమాండ్ చేశారు. గురువారం ఆయన మన్సూరాబాద్ డివిజన్ పరిధిలోని ఆటోనగర్ డంపింగ్ యార్డ్ నుండి ఏర్పాటైన స్టార్మ్ వాటర్ డ్రెన్ లైన్‌లో అక్రమంగా కెమికల్ మురుగునీరు విడుదల కావడం, బాక్స్ డ్రెన్ నాళాల్లో డ్రైయినేజీ మురుగు కలిసిపోవడం వల్ల పరిసర ప్రాంతాల్లో విపరీతమైన దుర్వాసనతో పాటు తీవ్ర కాలుష్యం వ్యాప్తి చెందుతోందని దాదాపు 20 నుండి 30 కాలనీల ప్రజలు దుర్వాసన, ఆరోగ్య సమస్యలతో ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో పరిసర కాలనీ వాసులతో కలిసి సమస్య స్థలాన్ని ప్రత్యక్షంగా పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ అటవీ ప్రాంతంలో కెమికల్ నీరు నిల్వ ఉండటం వల్ల చెట్లు ఎండిపోవడం, వన్య ప్రాణుల జీవితం ప్రమాదం తీవ్ర ఆందోళన కలిగించే పరిణామమని పేర్కొన్నారు. సమస్య నిర్మూలన కోసం వెంటనే క్రింది చర్యలు చేపట్టాలని కార్పొరేటర్ స్పష్టంగా డిమాండ్ చేశారు. డ్రైయినేజీ మురుగు నీరు డ్రెన్ లైన్స్‌లో కలవకుండా శాశ్వత చర్యలు తీసుకోవాలి. ఈ కార్యక్రమంలో వివిధ కాలనీల సంక్షేమ నాయకులు కత్తుల రాంబాబు, సత్యనారాయణ రెడ్డి, దూగుంట్ల నరేష్, శోభన్ బాబు, సంతోష్, మథు తదితరులు పాల్గొన్నారు.

# వరల్డ్ ఫుడ్ డే కార్యక్రమంలో పాల్గొన్న నార్త్ జోన్ డి.సి.పి. రాశ్మీ పెరుమల్



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః వరల్డ్ ఫుడ్ డేను పురస్కరించుకుని గురువారం నార్త్ జోన్ పరిధిలో స్వీకార్ ఉప్‌కార్,అకాడమి ఆఫ్ రిహబిలిటేషన్,బోహ్రా కమ్యూనిటీల సంయుక్త ఆధ్వర్యంలో ప్రపంచ ఫుడ్ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా నార్త్ జోన్ డి.సి.పి. రాశ్మీ పెరుమల్ పాల్గొని కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ స్వీకార్ ఉప్‌కార్ అకాడమీ రిహబిలిటేషన్ కేంద్రంలో సుమారు 200 మంది పిల్లలు ఉన్నారని,ఆకలితోఉన్న వారిని ఆదుకోవడమే ఎంతో గొప్ప సేవఅని, సాక్షాత్తూ ఎంతో మంది సాధు,సంతులుసైతం మానవ సేవే మాధవ సేవ అని పేర్కొనడం జరిగిందని ఆమె గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో పలువురు నార్త్‌జోన్ ఏ.సి.పి.లు,ఇన్‌స్పెక్టర్లు, ఎస్.ఐ.లు,బస్తీవాసులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
శుక్రవారం
17 అక్టోబర్ 2025

## తలసిమియా వ్యాధితో బాధపడుతున్న రోగులకోసం రక్తదానం శిబిరంను నిర్వహించిన సైఫాబాద్ డివిజన్ పోలీసులు




సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః పోలీస్ ఫ్లాగ్ డేను పురస్కరించుకుని గురువారం సైఫాబాద్ డివిజన్ ఏ.సి.పి. సంజయ్‌కుమార్ ఆధ్వర్యంలో తలసిమియా వ్యాధితో బాధపడుతున్న వారికి ఆపన్నహస్తంను అందించేందుకు ప్రత్యేకంగా రక్తదాన కార్యక్రమంను షా ఫంక్షన్ హాల్‌లో నిర్వహించారు.ఈ రక్తదాన కార్యక్రమంలో కళాశాల విద్యార్థులు,నగర మహిళా వాలంటీర్లు,పోలీసు సిబ్బంది,తపస్య కాలేజీ అండ్ ఐసిబియం కాలేజీ,, ఖైరతాబాద్‌లోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల,యూత్ ,హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్,డి.హెచ్.ఎల్.,శ్రీరామ్ లైఫ్,ఐమాక్స్ సిబ్బంది,విద్యార్థులు, స్వచ్ఛంధ సంస్థల ప్రతినిధులు,వాలంటీర్లు పాల్గొని స్వచ్ఛంధంగా పాల్గొని రక్తదానం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన సెంట్రల్ జోన్ డి.సి.పి. శిల్పవల్లీ పాల్గొని రక్తదాన శిబిరాన్ని లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా డి.సి.పి. మాట్లాడుతూ తలసిమియా వ్యాధిగ్రస్తులను మానవతాధృక్పథంతో స్పందించి,రక్తదానం చేయవల్సిన అవసరం ఎంతో ఉందన్నారు. నగర పోలీస్ కమీషనర్ వి.సి. సజ్జనర్ ఆదేశాలమేరకు తమ పోలీసులుకూడ సామాజీక సేవల్లో పాల్గొనేందుకు ఎంతో ముందుంటారని ఆమె చెప్పారు. సికెల్ సెల్ సోసైటీ చైర్మన్ చంద్రకాంత్‌కూడా పాల్గొని తలసిమియా వ్యాధిగ్రస్తులు త్వరగా కోలుకోడానికి రక్తం ఎంతో అవసరమని, అందుకే ప్రతి ఒక్కరు రక్తదానం చేసేందుకు ముందుకు రావాలన్నారు. ఈ కార్యక్రమంలో సైఫాబాద్ డివిజన్ ఏ.సి.పి. సంజయ్‌కుమార్,ఖైరతాబాద్ ఇన్‌స్పెక్టర్ వెంకట్‌రెడ్డి,నాంపల్లి ఇన్‌స్పెక్టర్ కె. నారాయణరెడ్డి,ఖైరతాబాద్ డి.ఐ.సైదులుతోపాటు పలువురు ఎస్.ఐ.లు,తదితరులు పాల్గొన్నారు.

## గోషామహల్ స్టేడియంలో పోలీసు అమరవీరుల స్థూపం నిర్మాణ పనులను పరిశీలించిన రాష్ట్ర డి.జి.పి. బి. శివధర్‌రెడ్డి





సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః నగరంలోని గోషామహల్ పోలీస్ స్టేడియంలో నూతనంగా నిర్మిస్తున్న పోలీసు అమరవీరుల సంస్మరణ స్థూపం నిర్మాణ పనులను రాష్ట్ర డి.జి.పి. బి. శివధర్‌రెడ్డి గురువారం ఉదయం ఇక్కడికివిచ్చేసి, నిర్మాణ పనులను స్వయంగా పరిశీలించారు. అక్టోబరు,21వ తేదిన పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవంను పురస్కరించుకుని ప్రతి ఏటా తెలంగాణ పోలీసు శాఖ ప్రత్యేక కార్యక్రమాన్ని గోషామహల్ పోలీసు స్టేడియంలో నిర్వహిస్తున్నట్లు ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రత్యేకంగా స్థూపం నిర్మాణ పనులను రాష్ట్ర డి.జి.పి. ప్రత్యేకంగా నగర పోలీస్ కమీషనర్ వి.సి. సజ్జనర్,ఇతర పోలీసు ఉన్నతాధికారులతోకల్సి నిర్మాణ పనులను పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో అదనపు డి.జి.పి. మహేష్ ఎం భగవత్, హైదరాబాద్ నగర పోలీస్ కమీషనర్ వి.సి. సజ్జనర్,తెలంగాణ రాష్ట్ర పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ ఎం.డి. ఎం. రమేష్, శాంతిభద్రతల జాయింట్ సి.పి. తఫ్సీర్ ఇక్బాల్, నగర ట్రాఫిక్ జాయింట్ డేవీస్ జోయల్ తోపాటు గోషామహల్ డివిజన్ ఏ.సి.పి.,ఇన్‌స్పెక్టర్,ఎస్.ఐ.లు,పోలీసు సిబ్బంది ఇతర పోలీసు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఎం.ఎన్.జె. ప్రభుత్వ క్యాన్సర్ ఆసుపత్రి డైరెక్టర్‌కు రూ.21వేల చెక్కును అందజేసిన ఎస్.ముజీబ్‌హుస్సేనీ



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ : అసద్ అన్వర్ మెమోరియల్ ట్రస్ట్ తరపున ట్రస్ట్ చైర్మన్ ,టిఎన్‌జివోస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డా.ఎస్.ముజీబ్‌హుస్సేనీ గురువారం ప్రత్యేకంగా ఎం.ఎన్.జె. క్యాన్సర్ ఆసుపత్రికివెళ్ళి,అక్కడి ఆసుపత్రి డైరెక్టర్ జెంజమిన్‌నుకల్సి,రోగుల సహాయార్థం రూ. 21వేల చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ఆర్థిక సహాయం డబ్బులను క్యాన్సర్ వ్యాధితో బాధపడుతున్న రోగులకు కావల్సిన సహాయాన్ని అందించేందుకు ట్రస్ట్ చేపట్టిన నిరంతర సేవా కార్యక్రమాల్లో భాగంగా అందించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా ప్రతినిధులు కురాడి శ్రీనివాస్, కె.ఆర్.రాజ్‌కుమార్,పుష్పలత,శంకర్,శ్రీధర్, శివకుమార్,శేఖర్,శ్రీసాయి,హరీష్, శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

## షేక్‌పేట్‌లోని ఉస్మానియా యూనివర్శిటీ కాలనీలో పర్యటించిన టిజిఎస్‌పిడిసిఎల్ సి.ఎం.డి. ముషారఫ్ అలీ ఫారూఖీ

సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః టిజిఎస్‌పిడిసిఎల్ ఆధ్వర్యంలో ప్రారంభించిన బస్తీ బాట కార్యక్రమంలో భాగంగా గురువారం టిజిఎస్‌పిడిసిఎల్ సి.ఎం.డి. ముషారఫ్ అలీ ఫారూఖీ ప్రత్యేకంగా కంపెనీ డైరెక్టర్ నర్సింహులు,సి.ఈ. ప్రభాకర్, సెంట్రల్ సర్కిల్ ఎస్.ఈ. పి. వెంకన్న,మెహిదీపట్నం డివిజనల్ ఇంజినీర్ టి.సుధీర్,గోల్కొండ ఏ.డి.ఈ. ఎం. మాధవ్‌రావు,షేక్‌పేట్ సెక్షన్ ఏ.ఈ. మహ్మద్ జఫర్‌లతోకల్సి షేక్‌పేట్‌లోని ఉస్మానియా యూనివర్శిటీ కాలనీలో పర్యటించారు. ఈ సందర్భంగా సి.ఎం.డి. ప్రత్యేకంగా కాలనీవాసులు ఏదుర్కొంటున్న విద్యుత్ సమస్యలను స్వయంగా వారిని అడిగితెలుసుకున్నారు. ఈ సందర్భంగా సి.ఎం.డి. ప్రత్యేకంగా విద్యుత్ అధికారులతో,విద్యుత్ సమస్యలు,ట్రాన్స్‌ఫార్మర్ల ఏర్పాటులో, ఇతరత్రా సంబంధించిన సమస్యలను స్వయంగా గుర్తించి, వాటి మరమ్మతు పనులను శరవేగంగా చేపట్టాలని ఆయన కిందిస్థాయి ఉన్నతాధికారులను ఆదేశించారు.



## మీర్ పేట్ కార్పొరేషన్లో పలు ప్రజాప్రయోజన కార్యక్రమాలు




బాలాపూర్, మేజర్ న్యూస్ (అక్టోబర్ 16): మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో గురువారం పలు ప్రజా ప్రయోజన కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి. వాటిలో భిక్షాటన సర్వే పోషణ%-%2025, అంగీకార, అలాగే ప్రధాన్ మంత్రి అవాస్ యోజన (పీ ఎం ఏ వై) పథకం పై అవగాహన కార్యక్రమాలు ప్రధానంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో మున్సిపల్ కమిషనర్ ఏ. నాగమణి, టీ ఎం సి ఇన్‌ఛార్జ్, వార్డు అధికారులు, ఆర్ పి ఎస్, టీ ఎల్ఎఫ్ అబ్జర్వర్స్, ఎస్ ఎల్ ఎఫ్ అబ్జర్వర్స్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కమిషనర్ తో పలువురు అధికారులు మాట్లాడుతూ...ప్రజలలో ప్రభుత్వ పథకాలపై అవగాహన పెంపొందించడంతో పాటు భిక్షాటన నిర్మూలన, పోషణ, ఆరోగ్య పరిరక్షణ, మరియు పేద కుటుంబాలకు గృహ సౌకర్యాల కల్పనపై అధికారులు సూచనలు ఇచ్చారు. అధికారుల సమన్వయంతో ఈ కార్యక్రమాలు విజయవంతంగా నిర్వహించబడ్డాయని వారు తెలిపారు.

## శారదా మ్యూజిక్ పాటలు..!!




ముషీరాబాద్ మేజర్ న్యూస్ : శ్రీ శారద మ్యూజికల్ అకాడమి ఆధ్వర్యంలో జంటనగరాల ప్రముఖ గాయకులు,మధుర గళ సామ్రాట్ ఎన్ డి నాగేశ్వరరావు గారి 87 వ పుట్టిన రోజు సందర్భంగా ఈనాటి ఈ హాయి శీర్షికన నిర్వహించిన సంగీత విభావరి ఆహుతులను ఆకట్టుకుంది...ముఖ్య అతిధి భవనాశి శ్రీనివాస్ రావు మాట్లాడుతూ గాయకులు నాగేశ్వరరావు 87 ఏళ్ల వయసులో ఈ నేటి తరం గాయకులకు పోటీగా 50 సినీ గీతాలను పాడడం అభినందనీయమని అన్నారు. ఆత్మీయ అతిథి గా శంకరయ్య మాట్లాడుతూ అలనాటి పాటలు మనసుకు ప్రశాంతతను ,ఆనందాని కలిగిస్తాయని అన్నారు సంస్థ నిర్వాహకుడు శ్రీమతి శారద గారు మాట్లాడుతూ, పాటల పై వారికి ఉన్న అంకిత భావం తో నేటి తరం యువతకు ఆదర్శం కావాలని అన్నారు.... ఈ సందర్ధంగా ఎన్ డి నాగేశ్వర్ రావు శారద గారు , మహేష్ గారు ఘనంగా సత్కరించారు...గాయకులు నాగేశ్వర్ రావు తో పాటుగా గాయని మణులు అలనాటి మధుర గీతలను ఆలపించారు...
. గాయనీ మణులు శ్రీమతి సంయుక్త, కామేశ్వరి, హరి చందన, డి సీత చిత్ర,శ్రీమతి లలిత, కృష్ణ వేణి,కార్తికేయ,గోవింద లక్ష్మీ,పాల్గొన్నారు.

## మాడ్గుల పోలీస్‌స్టేషన్‌ను సందర్శించిన మహేశ్వరం డిసిపి

### ఏసిపి రాజుతో కలిసి పోలీస్‌స్టేషన్ రికార్డులు పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు




మాడ్గుల, మేజర్‌న్యూస్ (అక్టోబర్ 16): మాడ్గుల మండల కేంద్రంలోని పోలీస్‌స్టేషన్‌ను గురువారం ఇబ్రహీంపట్నం ఏసిపి రాజుతో కలిసి మహేశ్వరం డిసిపి సునితారెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ రికార్డులు పరిశీలించి పెండింగ్ కేసులను సత్వరమే పరిష్కరించాలని సూచించారు. ఈ సందర్భంగా సీసీటీవీ పర్యవేక్షణ వ్యవస్థలు, మహిళా భద్రతా చర్యలు, స్టేషన్ పరిశుభ్రత వంటి అంశాలను సమీక్షించారు. అనంతరం సిబ్బందికి క్రమశిక్షణ, వేషధారణ, హాజరు, ఆయుధాల సంరక్షణ, వాహనాల వినియోగం, ప్రజలతో పోలీసుల వ్యవహార పద్ధతులపై పలు సూచనలు చేశారు. మహిళలు, చిన్నారుల భద్రత పట్ల ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆదేశించారు. డిసిపి, ఏసిపి సందర్శన సమయంలో సి.ఐ వేణుగోపాల్, ఎస్.ఐ నాగరాజుగౌడ్, రాఘువేందర్‌గౌడ్, కానిస్టేబుళ్ళు తదితరులున్నారు.

